

TGTEL/26/A2394

# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 02 | సంచిక: 270 | హైదరాబాద్ | సోమవారం | 09-03-2026 | పేజీలు: 08


## వరల్డ్ ఛాంపియన్ భారత్...

**2007, 2024 తర్వాత మూడోసారి**
**టీ20 ప్రపంచకప్ కైవసం చేసుకున్న భారత్**
**పొట్టి కప్‌ను డిఫెండ్ చేసుకున్న**
**తొలి జట్టుగా టీమిండియా ప్రపంచ రికార్డు**
**ఫైనల్లో న్యూజిలాండ్‌పై**
**96 పరుగుల తేడాతో ఘన విజయం**
**బ్యాటింగ్‌లో సంజూ శాంసన్ (89),**
**బౌలింగ్‌లో బుమ్రా (4/15) అద్భుత ప్రదర్శన**
**అహ్మదాబాద్ వేదికగా 255 పరుగుల**
**భారీ స్కోరు నమోదు చేసిన భారత్**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

టీ20 ప్రపంచకప్ ఫైనల్లో టీమిండియా మరోసారి విశ్వరూపం చూపించింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆదివారం జరిగిన తుది పోరులో న్యూజిలాండ్‌ను చిత్తుచేసి విశ్వవిజేతగా నిలిచింది. ఈ విజయంతో భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. 2007, 2024 తర్వాత ఇది టీమిండియాకు మూడో టీ20 వరల్డ్ కప్ కావడం విశేషం. మూడు సార్లు టీ20 వరల్డ్ కప్ గెలిచిన ..మిగతా 3లో



## ప్రోటోకాల్ వివాదంపై వివరణ ఇవ్వండి



02

**బెంగాల్ సర్కార్‌కు కేంద్రం ఆదేశాలు**
**దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైన ఘటన**
**ప్రభుత్వ తీరును తప్పుబట్టిన ప్రముఖులు**
**రాష్ట్రపతిని గౌరవించాలని సూచనలు**
**సర్కార్ వివరణపై సర్వత్రా ఆసక్తి**



## దేశాభివృద్ధిలో మహిళలే కీలకం

మహిళా దినోత్సవంలో ప్రధాని మోడీ
ఆడబిడ్డల స్వయం ఉపాధికి హామీ
ఢిల్లీలో రూ.33 వేల కోట్ల పనులకు శ్రీకారం
బెంగాల్ సర్కార్ పై మోడీ ఆగ్రహం
రాష్ట్రపతికి జరిగిన అవమానంపై స్పందన
అహంకారమే నష్టాల పాలు చేస్తుందని విమర్శలు

**న్యూఢిల్లీ, (ప్రజాక్షేత్రం):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా మహిళల అభివృద్ధి, మౌలిక వసతుల పురోగతికి సంబంధించిన పలు కీలక కార్యక్రమాలను ప్రారంభించారు. ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సుమారు రూ.33,500 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేయడంతో పాటు కొన్ని ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మహిళల సాధికారత, దేశ అభివృద్ధిలో వారి పాత్ర గురించి మాట్లాడారు.ప్రపంచవ్యాప్తంగా మహిళల ప్రతిభ, నాయకత్వాన్ని గుర్తించే రోజుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ప్రధాని అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, భారత ప్రభుత్వం మహిళల శక్తిని మరింత పెంచేందుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని ఆయన చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా దేశంలో పలు ప్రాంతాల్లో అమలు కానున్న అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. మౌలిక వసతులు, రవాణా, ప్రజా సేవల రంగాల్లో ఈ ప్రాజెక్టులు ..మిగతా 2లో




## త్వరలో ఆడపిల్లలకు ఎలక్ట్రిక్ స్కూటీలు..

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం పలు కీలక నిర్ణయాలను ప్రకటించారు. మహిళల అభివృద్ధి, భద్రత, ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా పనిచేస్తోందని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం మహిళల కోసం కొత్త పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా కాలేజీ విద్యార్థినులకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీలు అందించే పథకాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు సీఎం ప్రకటించారు. చదువుకునే అమ్మాయిలకు ప్రయాణం సులభం కావాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. మహిళలు విద్య, ఉద్యోగ రంగాల్లో మరింత ..మిగతా 2లో

**మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు?**
**ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సూటి ప్రశ్న**
**ఈ నెల 13న ప్రాజెక్ట్‌పై సీఎం పీపీటీ**
**ప్రజాభవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవం**
**ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి**
**మహిళా జర్నలిస్టులకు సీఎం ప్రశంసలు**
**జర్నలిస్టుల ఇండ్లపై కీలక ప్రకలన**
**త్వరలో యువతులకు ఎలక్ట్రిక్ స్కూటీలు**
**హైదరాబాద్‌కు స్పెషల్ ఎలక్ట్రిక్ బస్సులు**

## రైతు బలపడితేనే దేశాభివృద్ధి

**వ్యవసాయానికి కేంద్రం పూర్తి సహకారం**
**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**
**మెదక్‌లో కేంద్ర మంత్రి పర్యటలన**
**రైతు హాస్టల్, ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్ ప్రారంభం**
**సేంద్రియ సాగును చేపట్టాలని పిలుపు**
**కేంద్ర పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచన**




**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

రైతులు కేవలం పంటలు పండించే వారిగా మాత్రమే కాకుండా, స్వయం సమృద్ధిగా నిలబడే స్థాయికి రావాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రైతులు తమ పంటలకు సరైన విలువ పొందుతూ లాభాలు ఆర్జించేలా శిక్షణ ఇవ్వడం చాలా ముఖ్యమని ఆయన చెప్పారు. రైతులను ఆర్థికంగా బలపరిచే లక్ష్యంతో పనిచేస్తున్న సంస్థల పాత్ర ఎంతో

## రాష్ట్రపతిని అడ్డుపెట్టుకొని రాజకీయం

**బీజేపీపై మమతా బెనర్జీ ఆగ్రహం**
**ప్రొటోకాల్ వివాదంపై మండిపడ్డ సీఎం**
**ఎలాంటి అవమానం జరగలేదని వెల్లడి**
**సీఎం రాజీనామాకు బీజేపీ డిమాండ్**
**రాద్ధాంతం చేస్తున్నారని దీదీ విమర్శలు**



**కోల్‌కత్తా, (ప్రజాక్షేత్రం):**

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనకు సంబంధించిన వివాదం రాజకీయంగా మరింత వేడెక్కింది. రాష్ట్రపతి కార్యక్రమంలో ఎలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. కార్యక్రమ నిర్వహణలో ఏమైనా లోపాలు ఉంటే వాటికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించదని కూడా ఆమె తెలిపారు. అదే సమయంలో ఈ ఘటనను కారణంగా చూపిస్తూ బీజేపీ నేతలు మాత్రం ..మిగతా 2లో

## మహిళల ఆరోగ్యానికి పెద్దపీట

**మహిళా దినోత్సవంలో మంత్రి సీతక్క**
**హైదరాబాద్‌లోని ఆదివాసీ భవన్‌లో వేడుకలు**
**మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు**
**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు**
**మొత్తం 30 రకాల పరీక్షలు ఉచితం**



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని కోమరం భీం ఆదివాసి భవన్‌లో ఆదివారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు దామోదర రాజనర్సింహా, సీతక్క ముఖ్య అతిథులుగా హాజరై పలు మహిళా సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ..మిగతా 3లో

## ప్రాజెక్టుల నిర్మాణం వేగవంతం

**భూసేకరణకు రూ.5 వేల కోట్లు**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**జూన్ 2 నాటికి నిధులు విడుదల**
**ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష**
**పెండింగ్ పనులపై ఆరా**



03

# త్వరలో ఆడపిల్లలకు ఎలక్ట్రిక్ స్కూటీలు..

**మొదటిపేజీ తరువాయి**

ముందుకు రావాలంటే ఇలాంటి సౌకర్యాలు అవసరమని చెప్పారు.

మహిళలకు ప్రభుత్వం ఇప్పటికే అనేక సదుపాయాలు అందిస్తోందని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని, స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. గృహలక్ష్మి పథకం కింద గ్యాస్ సిలిండర్లపై సబ్సిడీ ఇస్తున్నామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలపడాలనే లక్ష్యంతో ఈ పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు.మహిళా దినోత్సవ వేడుకల్లో వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మహిళలను ప్రభుత్వం సత్కరించింది. సమాజంలో మహిళలు చేస్తున్న సేవలను గుర్తించి వారికి ప్రోత్సాహం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని సీఎం అన్నారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ నగర అభివృద్ధి, కాలుష్య నియంత్రణ గురించి కూడా సీఎం ప్రస్తావించారు. ప్రస్తుతం నగరంలో కాలుష్యం పెరుగుతున్నందున దీనిని నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నగరాన్ని కాలుష్య రహితంగా మార్చే దిశగా అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు.హైదరాబాద్‌లో నడుస్తున్న డీజిల్ బస్సులను దశలవారీగా తొలగించి ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడతామని సీఎం ప్రకటించారు. ప్రస్తుతం నగరంలో సుమారు 2500 డీజిల్ ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయని చెప్పారు. వీటిని 2026 డిసెంబర్ నాటికి పూర్తిగా తొలగించి వాటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. అలాగే నగరంలో నడుస్తున్న పెట్రోల్, డీజిల్ ఆటోలను కూడా భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చే ప్రణాళిక ఉందని చెప్పారు. ఇందుకు అవసరమైన విధానాలను ప్రభుత్వం సిద్ధం చేస్తోందని వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు జీరో ట్యాక్స్ విధానాన్ని అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు.

హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన అన్నారు. ప్రపంచంలోని ప్రముఖ నగరాలతో పోటీ పడేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని భావిస్తున్నామని చెప్పారు. దక్షిణ కొరియా, న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతో పోటీ పడే స్థాయికి హైదరాబాద్ చేరుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.నగరంలో కాలుష్యం పెరగకుండా ఉండేందుకు కొన్ని పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్ బయటకు తరలించే ప్రణాళిక కూడా ఉందని సీఎం చెప్పారు. రెడ్, ఆరెంజ్ కేటగిరీకి చెందిన పరిశ్రమలను నగరానికి బయటకు తరలించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మూసీ నది ప్రక్షాళనపై కూడా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మూసీ నదిని శుభ్రం చేయాలని అందరూ చెబుతున్నప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని విమర్శించారు. నదుల బఫర్ జోన్‌లో నిర్మాణాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. బఫర్ జోన్ పరిధిలో నిర్మించిన భవనాలకు విలువ ఉండదని తెలిపారు .ఈ పరిధిలో ఉన్న ఇళ్ల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్చలకు సిద్ధంగా ఉందని సీఎం చెప్పారు. అక్కడ నివసించే ప్రజలకు ప్రత్యామ్నాయ సదుపాయాలు కల్పించే విషయాన్ని కూడా పరిశీలిస్తున్నామని తెలిపారు. సమస్యలను రాజకీయంగా ఉపయోగించుకోవడం కాకుండా పరిష్కారం కోసం అందరూ కలిసి పనిచేయాలని సూచించారు.

దేశంలోని ఇతర నగరాల్లో కూడా నదుల అభివృద్ధి పనులు జరిగాయని సీఎం గుర్తు చేశారు. అహ్మదాబాద్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ నిర్మాణం కోసం వేలాది కుటుంబాలను తరలించిన విషయాన్ని ప్రస్తావించారు. అలాగే ఢిల్లీలో యమునా నది, ఉత్తరప్రదేశ్‌లో గంగా నది అభివృద్ధి పనులు జరిగినప్పుడు పెద్దగా అభ్యంతరాలు రాలేదని చెప్పారు. కానీ హైదరాబాద్‌లో మూసీ నది ప్రక్షాళన విషయంలో మాత్రం కొన్ని పార్టీలు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు.

మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుపై త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు సీఎం తెలిపారు. ప్రజలకు పూర్తి వివరాలు తెలియజేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు.

రాష్ట్ర అభివృద్ధిపై కూడా సీఎం రేవంత్ రెడ్డి తన ప్రణాళికలను వెల్లడించారు. తెలంగాణను 2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సుమారు 200 బిలియన్ డాలర్లుగా ఉందని తెలిపారు. వచ్చే ఎనిమిదేళ్లలో దీనిని ఒక ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ సంస్థలను తెలంగాణకు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సేవారంగానికి కీలక పాత్ర ఉంటుందని సీఎం చెప్పారు.

మహిళల పాత్ర గురించి మాట్లాడిన సీఎం, దేశంలో మహిళలకు ఎక్కువ అవకాశాలు కల్పించిన పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని చెప్పారు. ఆ తెలంగాణ తల్లి స్ఫూర్తితో ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు.ప్రభుత్వంలో మహిళలకు ముఖ్యమైన బాధ్యతలు అప్పగించామని సీఎం చెప్పారు. కీలక శాఖల్లో మహిళలు సమర్థవంతంగా పని చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సాహం ఇస్తోందని తెలిపారు. 1000 బస్సులను స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో నడపాలని నిర్ణయించామని చెప్పారు. దీని ద్వారా మహిళలు పెద్ద సంస్థలతో పోటీ పడే స్థాయికి ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో కూడా మహిళలను భాగస్వామ్యం చేస్తున్నామని సీఎం చెప్పారు. స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అలాగే తెలంగాణ మహిళలు తయారు చేసే వస్తువులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించేందుకు అమెజాన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామని చెప్పారు. దీంతో మహిళల హస్తకళా ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా అమ్ముడవుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా జర్నలిస్టులకు కూడా సీఎం గుడ్ న్యూస్ చెప్పారు. తెలంగాణలో జర్నలిస్టుల ఇండ్ల పథకం పెండింగ్‌లో ఉందని గుర్తు చేశారు. దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపు, ప్రాధాన్యం కల్పిస్తామని చెప్పారు. ఇళ్లను మహిళల పేరుతో నమోదు చేయడం మంచిదని సీఎం అభిప్రాయపడ్డారు. త్వరలో దీనిపై కూడా ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.జర్నలిజం రంగంలో కూడా పారదర్శకత అవసరమని సీఎం అన్నారు. సోషల్ మీడియా, డిజిటల్ మీడియా వేదికల్లో వస్తున్న సమాచారంపై నియంత్రణ కోసం కొత్త చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిపారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశంపై చర్చ జరిగే అవకాశం ఉందన్నారు. భవిష్యత్ నగర అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా ఫ్యూచర్ సిటీలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, జర్నలిస్టుల కోసం ప్రత్యేక నివాస సముదాయాలు నిర్మించే ప్రణాళిక ఉందని సీఎం వెల్లడించారు.మహిళలు ప్రభుత్వం ఇచ్చే అవకాశాలను వినియోగించుకుని జీవితంలో ముందుకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర చాలా ముఖ్యమని ఆయన అన్నారు. మహిళలు విద్య, వ్యాపారం, పరిపాలన వంటి అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఆకాంక్షించారు.మహిళలు బలంగా ఎదిగితేనే కుటుంబం, సమాజం, రాష్ట్రం బలంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.




# ప్రోటోకాల్ వివాదంపై వివరణ ఇవ్వండి

- **బెంగాల్ సర్కార్‌కు కేంద్రం ఆదేశాలు**
- **దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైన ఘటన**
- **ప్రభుత్వ తీరును తప్పుబట్టిన ప్రముఖులు**
- **రాష్ట్రపతిని గౌరవించాలని సూచనలు**
- **సర్కార్ వివరణపై సర్వత్రా ఆసక్తి**

**కోల్‌కత్తా, (ప్రజాక్షేత్రం):**

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పర్యటన సందర్భంగా జరిగిన ఏర్పాట్లు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. రాష్ట్రపతి పర్యటనలో భద్రతా ఏర్పాట్లు, ప్రోటోకాల్ విషయంలో లోపాలు జరిగాయని భావించిన కేంద్ర ప్రభుత్వం దీనిని సీరియస్‌గా తీసుకుంది. ఈ నేపథ్యంలో జరిగిన ఘటనలపై పూర్తి వివరాలు ఇవ్వాలని బెంగాల్ ప్రభుత్వాన్ని కేంద్ర హోంశాఖ కోరింది.కేంద్ర హోంశాఖ కార్యదర్శి రాష్ట్ర ముఖ్య కార్యదర్శికి లేఖ రాసి వివరణ కోరారు. రాష్ట్రపతి పర్యటన సమయంలో భద్రత, ప్రోటోకాల్, వేదిక ఏర్పాట్లు, మార్గ ఏర్పాట్లలో ఏం జరిగిందో వివరంగా తెలియజేయాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి వంటి అత్యున్నత పదవుల్లో ఉన్నవారి పర్యటనల సమయంలో పాటించాల్సిన ప్రత్యేక నియమాలు ఉంటాయి. వీటిని "బ్లూ బుక్ ప్రోటోకాల్"గా పిలుస్తారు. ఈ నియమాలు భద్రత, స్వాగతం, కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలను స్పష్టంగా పేర్కొంటాయి. రాష్ట్రపతి పర్యటనలో ఈ బ్లూ బుక్ నిబంధనలు పూర్తిగా పాటించలేదనే అభిప్రాయం కేంద్రానికి ఉందని తెలుస్తోంది. శనివారం సిలిగుడి సమీపంలోని బాగ్‌డోగ్రా విమానాశ్రయం వద్ద జరిగిన ఒక గిరిజన సమాజ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పాల్గొన్నారు. ఉత్తర బెంగాల్ పర్యటనలో భాగంగా ఆమె ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అయితే అక్కడ జరిగిన ఏర్పాట్లపై ఆమె కొంత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం.

ఈ కార్యక్రమం మొదట బిధన్నగర్ ప్రాంతంలో నిర్వహించాలని నిర్ణయించారు. ఆ ప్రాంతంలో విస్తారమైన స్థలం ఉండటం వల్ల పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే అవకాశం ఉండేది. ముఖ్యంగా సంతాల్ గిరిజన సమాజానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావచ్చని భావించారు. కానీ తరువాత కార్యక్రమ స్థలాన్ని మార్చి గోషాయిపుర్ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. ఇది బాగ్‌డోగ్రా విమానాశ్రయం సమీపంలో ఉంది. అయితే ఈ కొత్త వేదిక చిన్నదిగా ఉండటం వల్ల ఎక్కువ మంది హాజరు కావడం కష్టమైంది. ఈ విషయాన్ని రాష్ట్రపతి కూడా ప్రస్తావించారు.

కార్యక్రమంలో మాట్లాడిన రాష్ట్రపతి ముర్ము, బిధన్నగర్‌లో కార్యక్రమం జరిగి ఉంటే మరింత మంది ప్రజలు పాల్గొనేవారని అన్నారు. అక్కడ విస్తారమైన స్థలం ఉందని చెప్పారు. కానీ ఆ ప్రాంతంలో కార్యక్రమం నిర్వహించడానికి ఎందుకు అనుమతి ఇవ్వలేదో తనకు తెలియదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రదేశానికి ప్రజలు రావడం కొంత కష్టంగా ఉందని కూడా ఆమె అన్నారు.అలాగే తన పర్యటన సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హాజరు కాకపోవడాన్ని కూడా రాష్ట్రపతి ప్రస్తావించారు. ఆమెను తన చిన్న చెల్లెల్లా భావిస్తున్నానని చెప్పారు. తాను కూడా బంగాల్‌కు చెందిన వ్యక్తినేనని అన్నారు. ముఖ్యమంత్రి ఎందుకు రాలేదో తెలియదని చెప్పారు. అయితే అది పెద్ద విషయం కాదని, ప్రజలు సంతోషంగా ఉండాలని మాత్రమే కోరుకుంటున్నానని తెలిపారు.కేంద్రానికి అందిన నివేదికల ప్రకారం రాష్ట్రపతి బంగాల్ చేరుకున్న సమయంలో ముఖ్యమంత్రి, ముఖ్య కార్యదర్శి, డీజీపీ వంటి ఉన్నతాధికారులు విమానాశ్రయంలో లేరని సమాచారం. సాధారణంగా రాష్ట్రపతి పర్యటన సమయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఉన్నతాధికారులు స్వాగతం పలకడం ప్రోటోకాల్‌లో భాగంగా ఉంటుంది. కానీ ఈ సందర్భంలో అది జరగలేదని అధికారులు చెబుతున్నారు.విమానాశ్రయంలో రాష్ట్రపతిని స్వాగతించడానికి కేవలం సిలిగుడి మేయర్ గౌతమ్ దేవ్ మాత్రమే హాజరయ్యారని సమాచారం. ఈ అంశం కూడా కేంద్ర దృష్టికి వెళ్లింది.

ఇంకా కొన్ని ఏర్పాట్లలో కూడా లోపాలు ఉన్నాయని కేంద్రం భావిస్తోంది. ఉదాహరణకు రాష్ట్రపతి కోసం ఏర్పాటు చేసిన వాష్‌రూమ్‌లో నీరు లేకపోవడం ఒక ప్రధాన లోపంగా గుర్తించారు. అలాగే రాష్ట్రపతి ప్రయాణించిన మార్గంలో చెత్త కనిపించిందని కూడా కేంద్రానికి సమాచారం అందినట్లు తెలుస్తోంది.ఈ సంఘటనలపై పూర్తి వివరాలు ఇవ్వాలని కేంద్ర హోంశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ముఖ్యంగా ఈ ఘటనకు సంబంధించి స్థానిక అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో వివరించాలని కూడా లేఖలో పేర్కొన్నారు. డార్జిలింగ్ జిల్లా కలెక్టర్, సిలిగురి పోలీస్ కమిషనర్, అదనపు జిల్లా కలెక్టర్ పాత్రపై కూడా వివరాలు ఇవ్వాలని కేంద్రం కోరింది.

ఈ వివాదం రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. తృణమూల్ కాంగ్రెస్ నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఈ విషయంపై స్పందించారు.సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ఆయన ఒక పోస్టు చేశారు. ఆ పోస్టులో బంగాల్‌పై కేంద్రం మరియు ఇతర సంస్థలు ఒత్తిడి తీసుకొస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఒకవైపు బంగాల్ ప్రజలు ఉంటే మరోవైపు బీజేపీ, ఈసీఐ, ఈడీ, ఐటీ, సీబీఐ, ఎన్ఐఏ, గవర్నర్, కేంద్ర మంత్రులు, ప్రధానమంత్రి వంటి సంస్థలు ఉన్నాయని పేర్కొన్నారు. అయినప్పటికీ బంగాల్ ప్రజలు బలంగా నిలబడతారని ఆయన వ్యాఖ్యానించారు.



# రాష్ట్రపతిని అడ్డుపెట్టుకొని రాజకీయం



**మొదటిపేజీ తరువాయి**

తీవ్ర విమర్శలు చేస్తూ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కోల్‌కతాలో జరిగిన ఒక నిరసన కార్యక్రమంలో మాట్లాడిన మమతా బెనర్జీ ఈ అంశంపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు. రాష్ట్రపతి పదవికి తమ ప్రభుత్వం ఎప్పుడూ గౌరవం ఇస్తుందని ఆమె చెప్పారు. భారత రాజ్యాంగానికి తాము ఎంతో ప్రాముఖ్యత ఇస్తామని కూడా తెలిపారు. రాష్ట్రపతిని అవమానించేలా ఎలాంటి చర్యలు తమ ప్రభుత్వం తీసుకోలేదని స్పష్టం చేశారు.రాష్ట్రపతి పాల్గొన్న కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలు రాష్ట్ర ప్రభుత్వానికి ముందుగా తెలియజేయలేదని మమతా బెనర్జీ ఆరోపించారు. ఆ కార్యక్రమాన్ని ప్రైవేట్ నిర్వాహకులు నిర్వహించారని, అలాగే అది ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా పరిధిలో ఉన్న ప్రాంగణంలో జరిగినదని చెప్పారు. అందువల్ల అక్కడ ఏర్పాట్లలో ఏవైనా లోపాలు ఉంటే వాటికి రాష్ట్ర ప్రభుత్వాన్ని బాధ్యులను చేయడం సరైంది కాదని ఆమె పేర్కొన్నారు.

కార్యక్రమం జరిగిన ప్రదేశంలో కొన్ని సమస్యలు ఉన్నాయనే విషయాన్ని కూడా మమతా బెనర్జీ ప్రస్తావించారు. అక్కడ చెత్త నిర్వహణ సరిగా లేకపోవడం, గ్రీన్ రూమ్‌లో సరైన సదుపాయాలు లేకపోవడం, మహిళల కోసం తగిన టాయిలెట్ సదుపాయాలు లేకపోవడం వంటి అంశాలు ఉన్నాయని ఆమె చెప్పారు. అయితే ఈ సమస్యలకు రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం లేదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బీజేపీపై కూడా మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు చేశారు. ఆమె ఒక ఫోటోను చూపిస్తూ వ్యాఖ్యలు చేశారు. ఆ ఫోటోలో ప్రధాని నరేంద్ర మోదీ కూర్చుని ఉండగా రాష్ట్రపతి నిలబడి ఉన్నట్లు కనిపిస్తుందని ఆమె చెప్పారు. అలాంటి సందర్భాలు జరిగినప్పటికీ తాము ఎవ్వరినీ అవమానించలేదని ఆమె పేర్కొన్నారు. "మేము రాష్ట్రపతిని అవమానించే సంస్కృతి కలిగినవారు కాదు. రాష్ట్రపతి పదవిని గౌరవించని సంస్కృతి బీజేపీదే" అని ఆమె వ్యాఖ్యానించారు. తాము రాజ్యాంగాన్ని తల్లిలా భావిస్తామని కూడా చెప్పారు.ఈ వివాదాన్ని రాజకీయంగా మలుస్తున్నారని కూడా ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ అంశాన్ని పెద్దదిగా చూపుతున్నారని మమతా బెనర్జీ అన్నారు. ఎన్నికల ముందు తమ ప్రభుత్వాన్ని అపఖ్యాతి పాలుచేయడానికి ప్రయత్నం జరుగుతోందని ఆమె విమర్శించారు.

ఇదే సమయంలో బీజేపీ నేతలు మాత్రం ఈ ఘటనపై తీవ్రంగా స్పందిస్తున్నారు. రాష్ట్రపతిని అవమానించినందుకు ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.బీజేపీ ఎంపీ ఖగేన్ ముర్ము మాట్లాడుతూ ఈ ఘటన చాలా బాధాకరమని అన్నారు. రాష్ట్రపతి పదవికి గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఆదివాసీ సమాజానికి చెందిన తొలి మహిళా రాష్ట్రపతిగా ఉన్న ద్రౌపది ముర్ముకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు.

రాష్ట్రపతిని స్వాగతించేందుకు ముఖ్యమంత్రి లేదా మంత్రులు రాకపోవడం సరైంది కాదని ఆయన విమర్శించారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఖగేన్ ముర్ము డిమాండ్ చేశారు. కేవలం క్షమాపణ చెప్పడం సరిపోదని కూడా ఆయన వ్యాఖ్యానించారు.అలాగే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బంగాల్‌ను వ్యక్తిగత రాజ్యంలా పాలిస్తున్నారని కూడా ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలా వ్యవహరించడం సరైంది కాదని అన్నారు.

బీజేపీ జాతీయ ప్రతినిధి సీఆర్ కేశవన్ కూడా ఈ ఘటనపై స్పందించారు. రాష్ట్రపతి పర్యటన సమయంలో జరిగిన ఘటనను ఆయన అవమానకరంగా అభివర్ణించారు. అంతర్జాతీయ సంతాలి సదస్సుకు మొదట నిర్ణయించిన ప్రదేశంలో కార్యక్రమం నిర్వహించేందుకు అనుమతి ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. దీంతో కార్యక్రమాన్ని చివరి నిమిషంలో మరో ప్రదేశానికి మార్చాల్సి వచ్చిందని ఆయన చెప్పారు. ఈ మార్పు కారణంగా అనేక మంది ప్రతినిధులు కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని ఆయన తెలిపారు.

రాష్ట్రపతి పట్ల ఇలా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఆదివాసీ సమాజానికి చెందిన తొలి మహిళా రాష్ట్రపతిపై ఇలా జరగడం దేశానికి బాధ కలిగించే విషయం అని అన్నారు.ఇక ఈ ఘటనపై ప్రతిపక్ష నాయకులు కూడా స్పందించాలని ఆయన కోరారు. ముఖ్యంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ వంటి నేతలు ఈ విషయంపై తమ అభిప్రాయాన్ని వెల్లడించాలని ఆయన అన్నారు.

# దేశాభివృద్ధిలో మహిళలే కీలకం

**మొదటిపేజీ తరువాయి**

ఉపయోగపడతాయని ప్రధాని వివరించారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఇవి తోడ్పడతాయని చెప్పారు.అయితే, తన ప్రసంగంలో ప్రధాని మోదీ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై కూడా తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సంబంధించిన ఒక సంఘటనను ప్రస్తావిస్తూ టీఎంసీ ప్రభుత్వం ప్రోటోకాల్‌ను పాటించలేదని ఆయన ఆరోపించారు. రాష్ట్రపతికి తగిన గౌరవం ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారని ప్రధాని తెలిపారు. సంతాల్ గిరిజన సమాజానికి సంబంధించిన ఒక ముఖ్యమైన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారని చెప్పారు. కానీ ఆ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు.రాష్ట్రపతిని గౌరవించాల్సిన సమయంలో టీఎంసీ నాయకులు కార్యక్రమాన్ని బహిష్కరించడం సరికాదని ప్రధాని విమర్శించారు. ఇది కేవలం రాష్ట్రపతికి జరిగిన అవమానం మాత్రమే కాకుండా రాజ్యాంగానికి కూడా అవమానమని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న అత్యున్నత పదవికి గౌరవం ఇవ్వకపోవడం మంచిది కాదని ఆయన పేర్కొన్నారు.

మన దేశంలో ఎవరు ఎంత శక్తివంతులైనా చివరకు అహంకారం వారికి నష్టమే తెస్తుందని ప్రధాని వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నవారు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. టీఎంసీ ప్రభుత్వం చేస్తున్న రాజకీయాలు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆయన అన్నారు.ఈ ఘటనను బెంగాల్ ప్రజలు సులభంగా మర్చిపోరని ప్రధాని హెచ్చరించారు. ఒక మహిళగా, ఒక గిరిజన సమాజానికి చెందిన నాయకురాలిగా, దేశ రాష్ట్రపతిగా ఉన్న ద్రౌపది ముర్ముకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన చెప్పారు.

ఈ వివాదానికి కారణమైన సంఘటన డార్జిలింగ్ జిల్లాలో జరిగిన ఒక సమావేశానికి సంబంధించినది. ఉత్తర బెంగాల్ పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 9వ అంతర్జాతీయ సంతాల్ సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మొదట ఈ సమావేశాన్ని బిధాన్ నగర్ ప్రాంతంలో నిర్వహించాలని నిర్ణయించారు. అక్కడ సంతాల్ గిరిజన సమాజానికి చెందిన పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే అవకాశం ఉండేది. కానీ తరువాత రాష్ట్ర ప్రభుత్వం భద్రతా కారణాలు, రద్దీ సమస్యలు వంటి కారణాలు చూపుతూ కార్యక్రమ స్థలాన్ని మార్చింది.

చివరికి ఈ కార్యక్రమాన్ని బాగ్డోగ్రా విమానాశ్రయం సమీపంలోని గోషైపూర్ ప్రాంతానికి మార్చారు. అయితే కొత్తగా ఎంపిక చేసిన వేదిక చిన్నదిగా ఉందని, అక్కడ ఎక్కువ మంది హాజరు కావడం కష్టమని కొందరు అభిప్రాయపడ్డారు.వేదిక మార్పుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గిరిజన సమాజ సభ్యులు రావాలని భావించినప్పటికీ వేదిక పరిమితి వల్ల అది సాధ్యం కాలేదని చెబుతున్నారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హాజరు కాలేదు. అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఇతర మంత్రులు కూడా రాష్ట్రపతిని స్వాగతించడానికి రాలేదని తెలుస్తోంది. దీంతో ప్రోటోకాల్‌కు సంబంధించిన వివాదం చెలరేగింది.ఈ విషయంపై మాట్లాడిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా స్వల్పంగా స్పందించారు. మమతా బెనర్జీని తన చెల్లెలుగా భావిస్తున్నానని ఆమె చెప్పారు. ముఖ్యమంత్రి తనను స్వాగతించడానికి రాకపోవడం వెనుక ఏదైనా కారణం ఉందా అని ప్రశ్నించారు. ఆమె తనపై కోపంగా ఉన్నారా అని కూడా సరదాగా వ్యాఖ్యానించినట్లు సమాచారం.ఈ వ్యాఖ్యలు వెలువడిన తర్వాత ఈ విషయం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. రాజకీయ వర్గాల్లో కూడా దీనిపై చర్చ జరుగుతోంది. కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాజకీయ భేదాలు ఉన్నప్పటికీ రాజ్యాంగ పదవులకు గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని కొందరు నాయకులు అభిప్రాయపడుతున్నారు.మరోవైపు, మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సాధికారతపై ప్రధాని మోదీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. విద్య, ఉద్యోగాలు, వ్యాపారం, రాజకీయాలు వంటి రంగాల్లో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.

దేశ అభివృద్ధి కోసం మహిళల శక్తిని వినియోగించుకోవడం చాలా అవసరమని ప్రధాని అన్నారు. మహిళలకు అవకాశాలు పెంచితే సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. మహిళల సాధికారతను ప్రభుత్వం ముఖ్య లక్ష్యంగా తీసుకుని పనిచేస్తోందని వివరించారు.మహిళల విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను స్వయం ఉపాధి వైపు తీసుకెళ్లే కార్యక్రమాలు కూడా కొనసాగుతున్నాయని చెప్పారు.



# మహిళల ఆరోగ్యానికి పెద్దపీట



మొదటిపేజీ తరువాయి

డయాగ్నస్టిక్స్ ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు 30 రకాల ఉచిత ఆరోగ్య పరీక్షలను మంత్రులు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మంత్రులు స్వయంగా మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అలాగే బస్ స్టేషన్లు, రద్దీ ప్రాంతాల్లో శిశువులకు పాలిచ్చేందుకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. ఈ గదుల నమూనాను మంత్రులు సీతక్క, దామోదర రాజనర్సింహ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం కౌమార బాలికలకు హెచ్‌పీవీ టీకా వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ఆన్‌లైన్ పోర్టల్ "మహిళా వసతి" ను మంత్రులు సీతక్క, దామోదర రాజనర్సింహ ఆవిష్కరించారు.

**అవకాశం ఇస్తే మహిళలు పంట పొలాల నుంచి..**

అలాగే "ఇందిరా మహిళా శక్తి అచీవ్మెంట్స్" పుస్తకాన్ని మంత్రి సీతక్క విడుదల చేశారు. కార్యక్రమంలో వినూత్న వ్యాపారాలతో రాణిస్తున్న 31 మంది మహిళలను మంత్రి సీతక్క ఘనంగా సన్మానించి, వారికి రూ.25,000 చొప్పున ఆర్థిక ప్రోత్సాహక చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళలే సమాజానికి మూలాధారం అని పేర్కొన్నారు. ఒకప్పుడు మహిళలకు ఓటు హక్కు కూడా లేకపోయినా పోరాటాల ద్వారా తమ హక్కులను సాధించుకున్నారని తెలిపారు. అవకాశం ఇస్తే మహిళలు పంట పొలాల నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు.. పంట పొలాల్లో 80 శాతం పనిని మహిళలే చేస్తారని పేర్కొంటూ, ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. మహిళలు అందరి గురించి ఆలోచిస్తారని కానీ తమ ఆరోగ్యం గురించి పట్టించుకునే సమయం ఉండదని, అందుకే మహిళా సంఘాల సభ్యులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని మంత్రి వివరించారు.

**హైటెక్ సిటీలో వందల కోట్ల విలువైన మార్కెట్‌ను..**

ముందుగానే వ్యాధులను గుర్తించి వైద్య సదుపాయాలు అందించడమే లక్ష్యమని చెప్పారు. మహిళా సంఘాల ద్వారా లోన్లు అందించి పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. హైటెక్ సిటీలో వందల కోట్ల విలువైన మార్కెట్‌ను మహిళా సంఘాలకు అప్పగించినట్లు చెప్పారు. మహిళలు ఇప్పపువ్వు లడ్డూల నుంచి రైస్ మిల్లుల నిర్వహణ, సోలార్ ప్లాంట్ల వరకు వ్యాపారాల్లో ముందుకు వస్తున్నారని తెలిపారు..మేడారం జాతరలో 565 మహిళా సంఘాలకు దుకాణాలు ఏర్పాటు చేసి, రూ.6 కోట్ల పెట్టుబడితో రూ.3.5 కోట్లకు పైగా లాభాలు సాధించారని మంత్రి తెలిపారు. ఒకప్పుడు చిన్నచిన్న వ్యాపారాలు చేసిన మహిళలు ఇప్పుడు సంపద సృష్టికర్తలుగా ఎదుగుతున్నారని అన్నారు.. మహిళలు బాల్య వివాహాలను అడ్డుకోవాలని, అమ్మాయిలకు న్యాయం జరిగేలా మహిళా సంఘాలు ముందుండాలని పిలుపునిచ్చారు. వచ్చే మహిళా దినోత్సవానికి వేలాది మంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.

**వచ్చే మూడు నెలల్లో..?**

మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా ఎదగడం సమాజ అభివృద్ధికి కీలకమని అన్నారు. మహిళా సంఘాలపై బ్యాంకులకు ఎంతో విశ్వాసముందని, వారు తీసుకున్న రుణాలను 98 శాతం తిరిగి చెల్లిస్తున్నారని తెలిపారు.. ఆరోగ్యం బాగుండాలని ప్రభుత్వం భావిస్తోందని, అందుకే స్వయం సహాయక సంఘాల సభ్యులందరికీ 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. వచ్చే మూడు నెలల్లో ఈ పరీక్షలను పూర్తిచేసి, మహిళలకు డిజిటల్ ఆరోగ్య కార్డులను అందజేస్తామని వెల్లడించారు.. అమ్మాయిల బంగారు భవిష్యత్తు కోసం హెచ్‌పీవీ టీకాను అందిస్తున్నామని, ప్రతి గ్రామంలో మహిళా సంఘాలు ఈ టీకా గురించి అవగాహన కల్పించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, క్రిస్టినా చోంగ్తు, అనితా రామచంద్రన్, దివ్య దేవరాజన్, శృతి ఓజా, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నరేంద్ర కుమార్, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ ఛాంపియన్ భారత్...

మొదటిపేజీ తరువాయి




తొలిజట్టుగా టీమిండియా రికార్డు నెలకొల్పింది. దాంతోపాటే, ఆతిథ్య జట్టు వరల్డ్ కప్ నెగ్గడం కూడా ఇదే తొలిసారి. అంతేకాదు, టీ20 ప్రపంచకప్ చరిత్రలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి, టైటిల్‌ను నిలబెట్టుకున్న తొలి జట్టుగా టీమిండియా రికార్డులకెక్కింది. సొంతగడ్డపై జరిగిన ఈ మెగా ఫైనల్లో భారత్ ఏకంగా 96 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై ఘన విజయం సాధించి ట్రోఫీని ముద్దాడింది.

256 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి కివీస్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. భారత పేస్ దళపతి జస్ప్రీత్ బుమ్రా తన మ్యాజిక్ బౌలింగ్‌తో కివీస్ పతనాన్ని శాసించాడు. కేవలం 15 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి నడ్డి విరిచాడు. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో వికెట్ కీపర్ టిమ్ సీఫెర్ట్ (52), కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (43) మాత్రమే పోరాడారు. వీరిద్దరూ మినహా మిగిలిన బ్యాటర్లు ఎవరూ క్రీజులో నిలవలేకపోయారు. ముఖ్యంగా డారిల్ మిచెల్ (17), ఫిన్ అలెన్ (9), రచిన్ రవీంద్ర (1) వంటి స్టార్ ప్లేయర్లు విఫలమవడంతో కివీస్ 19 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో బుమ్రా 4, అక్షర్ పటేల్ 3 వికెట్లు పడగొట్టగా.. హార్దిక్, వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ తలో వికెట్ దక్కించుకున్నారు.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్.. న్యూజిలాండ్ బౌలర్లపై విరుచుకుపడింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ ఆకాశమే హద్దుగా చెలరేగారు. తొలి వికెట్‌కు వీరిద్దరూ కేవలం 7.1 ఓవర్లలోనే 98 పరుగులు జోడించి శుభారంభం అందించారు. అభిషేక్ శర్మ 21 బంతుల్లోనే 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 52 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత వచ్చిన ఇషాన్ కిషన్ (54)తో కలిసి సంజూ శాంసన్ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ముఖ్యంగా శాంసన్ కివీస్ బౌలర్లను ఊచకోత కోశాడు. 46 బంతుల్లో 5 ఫోర్లు, ఏకంగా 8 సిక్సర్లతో 89 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు వెన్నెముకగా నిలిచాడు. చివర్లో శివమ్ దూబే (26 నాటౌట్) ధాటిగా ఆడటంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగుల భారీ స్కోరు సాధించింది. సూర్యకుమార్ యాదవ్ డకౌట్ అయినా.. టీమిండియా సమిష్టి ప్రదర్శనతో మూడోసారి ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది.

# రైతు బలపడితేనే దేశాభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

గొప్పదని ఆయన కొనియాడారు.మెదక్ జిల్లాలోని తునికిలో ఉన్న డాక్టర్ రామానాయుడు ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న కృషి విజ్ఞాన కేంద్రంలో కొత్తగా నిర్మించిన రైతుల వసతి గృహం (ఫార్మర్స్ హాస్టల్)తో పాటు "ఫార్మర్స్ వాల్యూ అడిషన్ & ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబొరేటరీ"ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కేవీకే కేంద్రాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. రైతుల కోసం ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి వాటి గురించి తెలుసుకున్నారు. రైతుల అభివృద్ధి కోసం అక్కడ జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలపై నిర్వాహకులతో మాట్లాడారు.దేశంలో అనేక సంస్థలు ఉన్నప్పటికీ, రైతుల కోసం నిజాయితీగా మరియు లాభాపేక్ష లేకుండా పనిచేసే సంస్థలు చాలా అరుదుగా ఉంటాయని బండి సంజయ్ అన్నారు. ఏకలవ్య గ్రామీణ ఫౌండేషన్ మరియు కృషి విజ్ఞాన కేంద్రం రైతుల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని చేస్తున్న సేవలు నిజంగా అభినందనీయం అని చెప్పారు.రైతుల కోసం నిర్మించిన హాస్టల్ సౌకర్యాలు కార్పొరేట్ హాస్టళ్లను తలపించేలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రైతులు శిక్షణ కోసం వచ్చినప్పుడు వారికి సరైన వసతి కల్పించడం చాలా అవసరమని చెప్పారు. అలాగే రైతులు పండించే పంటలతో కొత్త ఉత్పత్తులు తయారు చేయడం, వాటిని అందంగా ప్యాకింగ్ చేసి మార్కెట్లో అమ్మడం వంటి విషయాలను నేర్పించడానికి ఈ ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్ ఉపయోగపడుతుందని అన్నారు.రైతులు తమ పంటలకు విలువ పెంచే విధానాలు నేర్చుకుంటే మంచి ఆదాయం పొందగలరని మంత్రి తెలిపారు. పంటను కేవలం అమ్మడం మాత్రమే కాకుండా, ప్రాసెసింగ్ చేసి కొత్త ఉత్పత్తులుగా మార్చి విక్రయిస్తే రైతులకు మరింత లాభం వస్తుందని వివరించారు.

సేంద్రీయ వ్యవసాయం గురించి కూడా ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. మనం ప్రకృతిని మరియు సంప్రదాయ వ్యవసాయ పద్ధతులను విస్మరించడం వల్లనే అనేక సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. రసాయనాల వాడకం తగ్గించి సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం అందించవచ్చని చెప్పారు.ప్రస్తుతం దేశంలో దాదాపు 60 కోట్ల మంది ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని మంత్రి తెలిపారు. తెలంగాణలో కూడా సుమారు 60 లక్షల మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని చెప్పారు. అయితే రైతు కుటుంబాల సగటు నెలవారీ ఆదాయం ఇంకా చాలా తక్కువగా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

సగటున ఒక రైతు కుటుంబం నెలకు 10 నుండి 12 వేల రూపాయల మధ్య మాత్రమే సంపాదిస్తోందని చెప్పారు. అంటే సంవత్సరానికి సుమారు 1 లక్ష 20 వేల రూపాయల వరకు మాత్రమే ఆదాయం వస్తుందని తెలిపారు. ఇది ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఒక నెలలో సంపాదించే మొత్తంతో పోలిస్తే చాలా తక్కువ అని పేర్కొన్నారు.ఇంత కష్టపడి పంటలు పండించినా కొన్ని సార్లు ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోతుందని ఆయన చెప్పారు. దీంతో రైతులు అప్పుల్లో కూరుకుపోయే పరిస్థితి వస్తుందని తెలిపారు. అయినప్పటికీ రైతు ఎప్పుడూ వెనక్కి తగ్గకుండా పంటలు పండిస్తూ దేశ ప్రజలకు అన్నం అందిస్తున్నాడని అన్నారు.అందుకే రైతులను బలపర్చడం మన అందరి బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. రైతుల ఆదాయం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని బండి సంజయ్ తెలిపారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా ప్రతి రైతు ఖాతాలో సంవత్సరానికి 6 వేల రూపాయలు మూడు విడతలుగా జమ చేస్తున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా 11 కోట్లకు పైగా రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు.ఇప్పటివరకు ఈ పథకం కింద 3 లక్షల కోట్ల రూపాయలకు పైగా నేరుగా రైతుల




ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. అలాగే పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేస్తున్నామని వివరించారు. ఈ పథకం కింద ఇప్పటివరకు రైతులకు 1 లక్షా 50 వేల కోట్లకు పైగా బీమా క్లెయిమ్‌లు చెల్లించామని చెప్పారు.

రైతులకు భూసార పరీక్షలు చేసి ఎరువులను సరైన విధంగా వాడేలా సాయిల్ హెల్త్ కార్డులు కూడా కేంద్ర ప్రభుత్వం అందిస్తోందని మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 22 కోట్లకు పైగా సాయిల్ హెల్త్ కార్డులు ఇచ్చామని చెప్పారు. తెలంగాణలో కూడా కోట్లాది మంది రైతులకు ఈ కార్డులు అందించామని వెల్లడించారు.అలాగే ప్రతి పొలానికి నీరు అందించాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మైక్రో ఇరిగేషన్ పద్ధతుల ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని చెప్పారు.రైతులకు తక్కువ వడ్డీతో రుణాలు అందించేందుకు కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం కూడా అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ పథకం ద్వారా రైతులు కేవలం 4 శాతం వడ్డీతో రుణాలు పొందగలరని తెలిపారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారని వివరించారు. ఎరువుల విషయంలో కూడా ప్రభుత్వం భారీ సబ్సిడీ ఇస్తోందని ఆయన చెప్పారు. బహిరంగ మార్కెట్లో యూరియా ధర ఎక్కువగా ఉన్నప్పటికీ రైతులకు సబ్సిడీపై చాలా తక్కువ ధరకు అందిస్తున్నామని తెలిపారు. అలాగే డీఏపీ ఎరువుపై కూడా భారీ సబ్సిడీ ఇస్తున్నామని చెప్పారు.ఈ చర్యల వల్ల రైతులకు ఒక్కో ఎకరానికి వేల రూపాయల వరకు ఖర్చు తగ్గుతుందని మంత్రి పేర్కొన్నారు.

ఇక రైతులు కలిసి పనిచేస్తే మరింత లాభాలు పొందవచ్చని మంత్రి తెలిపారు. అందుకే ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌పీవో)లను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. రైతులు కలిసి తమ పంటలను నిల్వ చేసి, ప్రాసెసింగ్ చేసి మార్కెట్లో మంచి ధరకు అమ్మేలా ఈ సంస్థలు పనిచేస్తాయని వివరించారు.దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 10 వేల ఎఫ్‌పీవోలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటికే లక్షలాది మంది రైతులు ఈ సంస్థల్లో సభ్యులుగా చేరారని చెప్పారు.

రైతు బాగుంటేనే సమాజం బాగుంటుందని బండి సంజయ్ అన్నారు. రైతు కన్నీళ్లు పెట్టుకుంటే దేశం కూడా బాధపడాల్సి వస్తుందని చెప్పారు. రైతులు అప్పుల బారిన పడకుండా తమ కాళ్లపై తాము నిలబడేలా మారాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఐసీఏఆర్ డీజీ మంగీలాల్ జాట్, జిల్లా అదనపు కలెక్టర్ నగేశ్, ఏకలవ్య గ్రామీణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బాగయ్య, అలాగే పలు అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల నిర్మాణం వేగవంతం

- **భూసేకరణకు రూ.5 వేల కోట్లు**
- **మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
- **జూన్ 2 నాటికి నిధులు విడుదల**
- **ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష**
- **పెండింగ్ పనులపై ఆరా**



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న ప్రధాన ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల కోసం అవసరమైన భూసేకరణకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించనున్నట్లు ఆయన వెల్లడించారు. జూన్ 2 నాటికి భూసేకరణ కోసం అవసరమైన నిధులను విడుదల చేస్తామని మంత్రి చెప్పారు. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా భూసేకరణ కోసం సుమారు రూ.5 వేల కోట్ల వరకు ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు త్వరగా పూర్తవ్వాలంటే ముందుగా భూసేకరణ ప్రక్రియ పూర్తి కావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.హైదరాబాద్‌లోని జలసౌధలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన ముఖ్య ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, భీమా వంటి ముఖ్య సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిని పరిశీలించారు. ప్రాజెక్టుల నిర్మాణం ఎంతవరకు పూర్తయిందో, ఇంకా ఎలాంటి పనులు మిగిలి ఉన్నాయో అధికారులు వివరించారు.

సమీక్ష సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న అనేక సాగునీటి ప్రాజెక్టులు గత కొన్నేళ్లుగా పూర్తి స్థాయిలో ముందుకు సాగలేదని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టులపై సరైన శ్రద్ధ చూపలేదని ఆయన విమర్శించారు.2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో ఈ ప్రాజెక్టులు ఏ స్థితిలో ఉన్నాయో, 2024 జూన్ 2 నాటికీ దాదాపు అదే పరిస్థితి కొనసాగిందని ఆయన పేర్కొన్నారు. పదేళ్ల పాటు ఈ ప్రాజెక్టులు పెద్దగా పురోగతి సాధించలేదని ఆయన అన్నారు.

ప్రత్యేకంగా కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ వంటి ప్రాజెక్టులు మహబూబ్‌నగర్ ప్రాంతానికి చాలా ముఖ్యమైనవని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని చెప్పారు. రైతులకు పెద్ద ఎత్తున లాభం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు.పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయాన్ని కూడా మంత్రి ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నీటి వనరుల విషయంలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రానికి నష్టం కలిగించాయని ఆయన అన్నారు. ప్రాజెక్టుకు నీటి సోర్సును మార్చడం వల్ల అనేక సాంకేతిక సమస్యలు వచ్చాయని తెలిపారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన కొన్ని పొరపాట్లు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో కూడా జరిగినట్లు మంత్రి విమర్శించారు. సరైన ప్రణాళిక లేకుండా కొన్ని నిర్ణయాలు తీసుకోవడం వల్ల ప్రాజెక్టు అమలులో సమస్యలు ఏర్పడ్డాయని ఆయన చెప్పారు.అయితే ఇప్పుడు ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. అవసరమైతే అదనపు ఖర్చు పెట్టినా సరే ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు మంత్రి తెలిపారు. వచ్చే రెండేళ్లలో ఈ ప్రాంతంలోని ప్రాజెక్టుల పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.ఈ ప్రాజెక్టుల కోసం మొత్తం రూ.22 వేల కోట్ల వరకు ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఈ నిధులను దశలవారీగా విడుదల చేస్తామని చెప్పారు.ప్రాజెక్టుల పనులు వేగంగా పూర్తవ్వాలంటే భూసేకరణ చాలా ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. అనేక ప్రాజెక్టుల పనులు భూసేకరణ ఆలస్యమవ్వడం వల్లనే నిలిచిపోయాయని ఆయన అన్నారు. అందుకే భూసేకరణకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. రైతులకు న్యాయమైన పరిహారం చెల్లిస్తూ భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. భూములు ఇచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని కూడా ఆయన తెలిపారు.

మహబూబ్‌నగర్ జిల్లా గతంలో నీటి కొరతతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రాంతమని మంత్రి గుర్తు చేశారు. సాగునీటి సదుపాయాలు పెరిగితే ఈ ప్రాంతంలో వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని అన్నారు. రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని ఆయన చెప్పారు.ఈ ప్రాజెక్టులు పూర్తయితే వేలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని అధికారులు కూడా వివరించారు. దీనివల్ల జిల్లాలోని అనేక గ్రామాల్లో వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగాన్ని బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. రైతులకు నీటి సమస్య లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.ప్రాజెక్టుల పనులు ఆలస్యం కాకుండా ప్రతి నెలా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అవసరమైన చోట అదనపు నిధులు కూడా కేటాయిస్తామని చెప్పారు.ఈ సమావేశంలో జలవనరుల శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రాజెక్టుల ప్రస్తుత స్థితి, పనుల వేగం, భూసేకరణ పరిస్థితి వంటి అంశాలపై మంత్రి అధికారులతో విస్తృతంగా చర్చించారు.మొత్తంగా మహబూబ్‌నగర్ ప్రాంతానికి చెందిన సాగునీటి ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసి రైతులకు నీటి సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

# మాందాపురం గ్రామంలో వైభవంగా 18వ వార్షికోత్సవ వేడుకలు.

**వలిగొండ మార్చి 8(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి బోనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోఉన్న మాందాపురం గ్రామములో అంగరంగ వైభావంగా 18,వార్షికోత్సవంలో భాగంగా డప్పుచాపుల్లతో మహిళాకోలాటలతో వేద పండితుల వేదమంత్రాలతో దేవాలయ నిర్మాణ దాతలు సోలిపురం ప్రభాకర్ రెడ్డి యూఎస్ఏ సోలిపురం వెంకటరెడ్డి డాక్టర్ రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మరియు ఎక్స్ జెడ్పిటిసి కుసాంగి రాములు గ్రామం పంచాయతీ పాలకమండలి సమక్
సమక్షంలో గ్రామంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ ఆంజనేయ స్వామి నవగ్రహ నాగేంద్ర స్వామి ఆలయ సముదాయంలో కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినారు.స్వామివారికి పట్టు వస్త్రాలు గుడి నిర్మాణ దాతలు సోలిపురం వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు సమర్పించినారు.

అధిక సంఖ్యలో మహిళలు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొని అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించినారు. సోలిపురం బంధుమిత్రులు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి సోలిపురం రాంరెడ్డి సోలిపురం ఉపేందర్ రెడ్డి జిల్లా నాయకులు వాకిటి అనంతరెడ్డి పాల్గొన్నారు వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు మీడియాతో పెద్దలు మాట్లాడుతూ.

20 వార్షికోత్సవంలో శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామిని ఆహ్వానిస్తామని, స్థలం ఏర్పాటు చేసి శివపార్వతుల గుడి నిర్మాణం చేపడతామని, మీడియా ద్వారా మాట్లాడారు.





## సబితా ఇంద్రారెడ్డికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

- మాజీ మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన శ్రీధర్

**శంకర్‌పల్లి, మార్చి 08(ప్రజాక్షేత్రం):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శంకర్‌పల్లి మాజీ సర్పంచ్ బీసొల్ల శ్రీధర్ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళల అభివృద్ధి, సాధికారత కోసం చేస్తున్న వివిధ కార్యక్రమాలపై ఆయన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో చర్చించారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ఆర్థికంగా మరియు సామాజికంగా బలపర్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని శ్రీధర్ పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండేలా కార్యక్రమాలు మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన శ్రీధర్‌కు ధన్యవాదాలు తెలిపారు. మహిళలు విద్య, రాజకీయాలు, వ్యాపారం, సేవా రంగాల్లో ముందుకు రావాలని ఆకాంక్షిస్తూ వారి అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పాటునందిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారతే సమాజ ప్రగతికి దారి చూపుతుందని ఆమె తెలిపారు.

## రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ నేత మోత్కుపల్లి నర్సింహులు సంచలన ఆరోపణలు

- రెండున్నరేళ్లుగా సీఎంను కలవడానికి ప్రయత్నిస్తున్నానన్న మోత్కుపల్లి నర్సింహులు
- ఆయన అపాయింట్‌మెంట్ దొరకడం లేదన్న కాంగ్రెస్ నాయకుడు
- 200 సార్లు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయడం లేదని ఆవేదన

**హైదరాబాద్ మార్చి 08(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు సంచలన ఆరోపణలు చేశారు. మా జాతి సమస్యలు చెప్పుకుందామని రెండున్నరేళ్లుగా ముఖ్యమంత్రిని కలవడానికి ప్రయత్నిస్తున్నానని, కానీ ఆయన దొరకడం లేదని అన్నారు. 200 సార్లు ఫోన్ చేసినా తన ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని, అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ఒక యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ కోసం అమరులైన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం కోసం అడుగుదామని ప్రయత్నిస్తే కలవడానికి అవకాశం రావడం లేదని అన్నారు. ఐదు ఎకరాల భూమి ఇస్తే తాము మాదిగ భవనం నిర్మించుకుంటామని తెలిపారు. ఈ రెండున్నరేళ్ల కాలంలో తమ వర్గానికి అన్ని చోట్ల అన్యాయమే చేశారని ఆరోపించారు. నిన్న జరిగిన మాదిగల సన్మాన సభకు తనను పిలవలేదని ఆవేదన చెందారు. ముఖ్యమంత్రి తనను పిలవలేదు కాబట్టి నిర్వాహకులు కూడా పట్టించుకోలేదేమో అని వాపోయారు. తాను కూడా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, ఎంతకాలమైనా ముఖ్యమంత్రి పదవిలో ఉండు... నిన్ను మా భుజాన మోస్తాం అని రేవంత్ రెడ్డితో చెప్పానని, కానీ ఆయన మాత్రం తనకు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదని వాపోయారు. మాదిగ కులాన్ని రేవంత్ రెడ్డి పట్టించుకోడం లేదని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో, రాజ్యసభ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వలేదని ఆరోపించారు. వందల కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని, కానీ మాదిగలకు మాత్రం ఒక్కటే ఇచ్చారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తమకు ఎలాంటి కోపం లేదని, కానీ తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.





# ఏ ఇంట్లో పుట్టినా వివక్ష జరుగుతుంది

- తండ్రి, అన్న, భర్త అంతా మహిళను చులకన చేస్తారు
- జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు
- 'స్టాండ్ విత్ హర్' ప్రోగ్రాంపై తీవ్ర విమర్శలు
- సీఎం మహిళల్ని అవమానిస్తున్నారని ఆగ్రహం
- గివ్ హర్ స్పేస్ జాగృతి నినాదమని ప్రకటించిన కవిత
- డబ్బుంటేనే మహిళలకు విలువ ఉంటుందని వెల్లడి

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

మహిళ దినోత్సవం రోజే కాదు.. ప్రతి రోజు మహిళలను గౌరవించేలా పరిస్థితులు మారాలి. ప్రొ. జయశంకర్, మాజీ సీఎం కేసీఆర్ లాంటి వాళ్లు ఈ నేలపై నడిచారంటే అందుకు వాళ్ల తల్లులే కారణం'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.పెద్ద ఇల్లు, చిన్న ఇల్లు, పెద్ద కులం, చిన్న కులం కాదు. మహిళలమంతా ఒక్కటే కులం అని కవిత అన్నారు.'ఏ ఇంట్లో పుట్టినా సరే మహిళలపై వివక్ష జరుగుతుంది.భర్త, తండ్రి, అన్న అందరూ మహిళలను తక్కువ చేసేవారే. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలపై క్రైమ్ రేటు 22 శాతం పెరిగింది. ఆడవాళ్ల భద్రత మీ బాధ్యత. అది మీరు వేసే భిక్ష కాదని గుర్తు పెట్టుకోవాలి'అని కవిత డిమాండ్ చేశారు. బంజారా హిల్స్ తెలంగాణ జాగృతి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలతో కలిసి కవిత కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గివ్ హర్ స్పేస్ అనే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికీ కవిత మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ముఖ్యమంత్రి 'స్టాండ్ విత్ హర్'అనే ప్రోగ్రామ్‌తో మహిళలను అవమానించారు. మగవాళ్లు ఉంటేనే మహిళలు ముందుకు వెళ్తారనేలా కార్యక్రమం చేయటాన్ని ఖండిస్తున్నాం.'స్టాండ్ విత్ హర్'కాదు.'గివ్ హర్ స్పేస్'జాగృతి నినాదం అని కవిత అన్నారు.ఆడవాళ్లు ఎక్సర్‌సైజ్, ఎడ్యుకేషన్, ఎంప్లాయి మెంట్ అనే మూడు "E" లను ఫాలో అవ్వాలి అని సూచించారు. 'మహిళలు లేకుండా తెలంగాణ ఉద్యమమే లేదు.సామాజిక తెలంగాణ సాధనలో మహిళలే కీలకం. వయసుతో సంబంధం లేకుండా మహిళలంతా రాజకీయాల్లోకి రావాలి. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సాధనతో జాగృతి చరిత్ర సృష్టించింది' అని

'మహిళ దినోత్సవం రోజు మాత్రమే మహిళలను గుర్తిస్తూ ఆర్టికల్స్, స్టోరీస్, గొప్పగా మాట్లాడటం చేస్తుంటారు. ప్రొగ్రెసివ్ గా ఉండే మగవాళ్లు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు చెబుతారు. కానీ ప్రధాన స్రవంతిలో ఉన్న మీడియా, న్యూస్ పేపర్లు, రాజకీయ పార్టీలకు చెబుతున్నా. అదే విధంగా పురుషులు కూడా గుర్తు పెట్టుకోవాల్సింది...ప్రతి రోజు మహిళల దినోత్సవమే. ప్రతిరోజు మహిళల దినోత్సవంలా ఉండేలా పరిస్థితులు మారాలి'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపునిచ్చారు.'ఇళ్లు, స్కూల్, హాస్పిటల్ ఏదీ నడవాలన్న మహిళలు ఉండాల్సిందే. కొత్త తరం వచ్చి సమాజ సేవ చేయాలంటే మహిళలే కారణం. ఆధిపత్యం అనేది ఏ రూపంలో ఉన్న సరే మహిళలు సహించవద్దు.సామాజిక, పురుషాధిక్యతను ఎట్టి పరిస్థితుల్లో సహించే ప్రసక్తే ఉండొద్దు. వంటింటికి మహారాణి మహిళలే అంటారు. కానీ వంటింటి పాత్రలపై కూడా పురుషుల పేర్లే ఉంటాయి'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు.

'నిజమైన హక్కులు, సమానత్వం, స్వాతంత్రం, స్వేచ్ఛ మహిళకు ఇంకా రాలేదు. బిడ్డను మోసేది మనం. కానీ ఆ బిడ్డలకు పేరు పెట్టే స్వాతంత్రం కూడా మనకు లేదు. సచివాలయంలో, అంగన్ వాడీ లో మహిళ ఉద్యోగులున్నారు. డాక్టర్లు, లాయర్లు, వ్యాపార వేత్తలు, విద్యార్థి, యువజన సంఘాల్లోనూ మహిళలు ఉన్నారు.సమాజానికి సేవ చేస్తామనే మహిళలు చాలా మంది ఉన్నారు. కానీ పొలిటికల్ పార్టీలు వారికి అవకాశం ఇవ్వటం లేదు'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. 'జాగృతిలో మాత్రం మహిళలకు చాలా పెద్ద ఎత్తున అవకాశాలు ఇవ్వబోతున్నాం. ఆడబిడ్డలు ఇంకా అవగాహన పెంచుకునేందుకు లీడర్ ప్రొగ్రామ్ ద్వారా శిక్షణ ఇస్తాం.మనకు 33 శాతం కాదు 50 శాతం వాటా ఉండాలి. ఐతే ముందుగా 33 శాతం అయిన సరే ఒక అడుగు ముందుకు పడాలని అంగీకరించాం'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వెల్లడించారు.

'మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సాధించటంలో దేశ చరిత్రలోనే జాగృతి పేరు సువర్ణాధ్యాయంగా నిలుస్తుంది.జాగృతి అక్కాచెల్లెలు ఢిల్లీలో కూర్చొని ధర్నా చేయటం కారణంగానే మహిళ బిల్లు వచ్చింది. అయితే పోస్ట్ డేటెడ్ అన్నట్లుగా జనగణన కావాలంట. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికైనా మహిళ బిల్లు అమల్లోకి రావాలి'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు.'అగ్రకులాల, రిజర్వేషన్లు ఉన్న కులాల మహిళలే కాదు. అన్ని కులాల్లోని మహిళలు రాజకీయాల్లోకి రావాలి. పెద్ద ఇల్లు, చిన్న ఇల్లు, పెద్ద కులం, చిన్న కులం కాదు. మహిళలమంతా ఒక్కటే కులం. ఏ ఇంట్లో పుట్టినా సరే మహిళలపై వివక్షే. మాట్లాడితే నీవు తెలివి లేని దానివి అని అంటారు. భర్త, తండ్రి, అన్న అందరూ కూడా మనల్ని అలాగే అంటారు. బయటకు వెళితే కూడా చిన్న వాడైనా తమ్ముడి వెంట పంపిస్తారు'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు.

'ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టాండ్ విత్ హర్ అనే ఒక ప్రొగ్రామ్ చేశారు. "స్టాండ్ విత్ హర్" అంటూ మహిళలను అవమానించారు. మహిళలతో మగవాళ్లు నిలబడితేనే భద్రతనా? మహిళలకు, చిన్న పిల్లలకు రక్షణ ఇవ్వటం ఈ ప్రభుత్వానికి చేతకాదా?'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు.రాజకీయాల్లో మహిళలు ఉన్నదే 0.0003 శాతం. మాకే నిలబడే జాగా లేదు. ఇంకా మీరు మాతో పాటు నిలబడేదేమిటీ?' అని కల్వకుంట్ల కవిత మండిపడ్డారు.'సర్పంచ్, ఎమ్మెల్యే, మంత్రిగా మహిళలకు అవకాశం ఇచ్చినట్టే ఇచ్చి వెనుక మగవాళ్లే ఉంటారు. "స్టాండ్ విత్ హర్" కాదు. "గివ్ హర్ స్పేస్" అనేది మా జాగృతి నినాదం. పురుషులు ఉంటనే ఆడవాళ్లు ముందుకు వెళ్తారన్నట్లుగా ముఖ్యమంత్రి చేసిన కార్యక్రమాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మగ, ఆడ అనే ప్రభుత్వం ఉండదు. మా రక్షణ మీ బాధ్యత'. మీరు వేసే బిక్షం కాదని ప్రభుత్వ పెద్దలు గుర్తు పెట్టుకోవాలి'అని కవిత హెచ్చరించారు.

'మహిళలు కచ్చితంగా మూడు "E" లను గుర్తుపెట్టుకోవాలి. కచ్చితంగా మహిళలు ఎక్సర్‌సైజ్ చేయాలి. పిల్లలకు తినిపిస్తూ వారు మిగిల్చిన ఫుడ్ అస్సలే తినవద్దు. మిగిలిపోయిన ఫుడ్ తినటానికి మనమేమైనా చెత్త బుట్టలమా?. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవటానికి కచ్చితంగా పౌష్టికాహారం తినాలి.ఆరోగ్యం పై కచ్చితంగా దృష్టి పెట్టాలి. లేదంటే మన కుటుంబానికే ఇబ్బంది'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు.'పోలీసులు, మిటలరీ వాళ్లకు ఎక్సర్ సైజ్ అవసరమో లేదో తెలియదు కానీ మహిళలకు మాత్రం ఎక్సర్ సైజ్ అవసరం. ఈ ఎడ్యుకేషన్. ఏదో ఫార్మాలిటీ కోసం ఎడ్యుకేషన్ ఉండకూడదు. సమాచారం, లోక జ్ఞానం కోసం నిరంతరం చదవుతూ ఉండాలి. న్యూస్ పేపర్లు టాప్ టు బాటమ్ చదివి సమాచారాన్ని తెలుసుకోవాలి. మనకు కావాల్సింది మాత్రమే చదవటం కాదు. ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలి. మనం లిమిటెడ్ గా తెలుసుకుంటాం కాబట్టే మనల్ని మగవాళ్లు తక్కువ చేసి మాట్లాడతారు'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు.

'ఖచ్చితంగా మన డబ్బు మనమే సంపాదించుకోవాలి.భర్త, పిల్లల సంపాదనపై మనం ఆధారపడవద్దు. మన దగ్గర పైసలు ఉంటేనే మనకు పవర్ ఉంటుంది. ఎక్సర్ సైజ్, ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ ఈ మూడు మాత్రం కచ్చితంగా ఫాలో అవ్వాలి. జాగృతి మహిళలు కచ్చితంగా తమ డబ్బులు తామే సంపాదించుకోవాలి. ఇక బాధ్యతలు అన్ని తీరిన మహిళలకు పిలుపునిస్తున్నా.ఏజ్ తో సంబంధం లేకుండా అందరూ రాజకీయాల్లోకి రావాలి'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపునిచ్చారు. మహిళ దినోత్సవం అనేది జాగృతి సంస్థకు మహిళ శక్తిని నిర్మించే రోజు కావాలి. మహిళలకు నిజమైన స్వాతంత్రం కావాలంటే మహిళ ఆర్మీ, సైనిక శక్తిని నిర్మించాల్సిన అవసరముంది. వ్యాపారవేత్తలు, సైంటిస్టులు, రాజకీయనాయకులుగా మహిళలు ఎదగాలి. పురుషులు మనల్ని ఏదైనా అనాలంటే భయపడే స్థాయిలో ఎదగాలి'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపునిచ్చారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు.

**ఖానాపూర మార్చి 8(ప్రజాక్షేత్రం):**

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధరావుపేట గ్రామ సర్పంచ్ పెసరు రాణి గోవర్ధన్ రెడ్డి గారిని మరియు పసునూరి వజ్రమ్మ సోమయ్య గారిని సన్మానించడం జరిగినది. కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ పెసరు రాణి గోవర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి మహిళలు వచ్చిన అవకాశాలను ఉపయోగించుకుని సాధికారత సాధించాలని, ఎవరిపై ఆధారపడకుండా స్వయంకృషితో ఆత్మ అభిమానంతో మహిళలు బతకాలి అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు . ఇట్టి కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు లింగిడి వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర యూత్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్ల గౌడ్ గ్రామపటి ప్రధాన కార్యదర్శి నారగోని సమ్మన్న సీనియర్ నాయకులు బిక్కి మురళి గారు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, మండల ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని సునీల్ మరియు సీనియర్ నాయకులు పొడుపు కంటి మధు కొండ్ల మధు షేక్ చాంద్ పాషా పసునూరి వెంకటేశ్వర్లు (పులి) కోడి మల్లేశం. యూత్ నాయకులు జలిక లింగన్న చెడుపాక వినోద్ షేక్ అక్రమ్ ఓర్స్అనిల్ షేక్ సాజన్ కట్ల రాజు శివ చారి భానోత్ గణేష్ పిడకల వినయ్ గడిశాల రాజు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా శక్తికి వందనం...
## సూరారం పోలీస్ స్టేషన్‌లో వేడుకలు

- సమాజ సేవలో మహిళా పోలీసుల కృషికి ప్రశంసలు

**కుత్బుల్లాపూర్,మార్చి 8 (ప్రజాక్షేత్రం):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సూరారం పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా పోలీసు సిబ్బందిని పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సన్మానించారు. సమాజ శ్రేయస్సు కోసం మహిళలు పోలీస్ శాఖలో చేస్తున్న సేవలను అధికారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా సూరారం సీఐ సుధీర్ కృష్ణ మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలోనూ తమ ప్రతిభను చాటుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది ధైర్యం, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు తమ కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐలు, మహిళా పోలీసు సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.








## బిజెపి ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం.

**వనపర్తి,మార్చి 8 (ప్రజాక్షేత్రం):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన మహిళలను, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన మహిళా అభ్యర్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోక్నాథ్ రెడ్డి హాజరై మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల మహిళలు మరింతగా అభివృద్ధి సాధిస్తున్నారని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమలు చేస్తున్న బేటీ బచావో బేటీ పడావో యోజన, ముద్ర రుణాలు, డ్రోన్ దీదీ వంటి పథకాలతో పాటు బాలికల ఆరోగ్య రక్షణ కోసం 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు సర్వికల్ క్యాన్సర్ నివారణ టీకాలను దేశవ్యాప్తంగా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. మహిళల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్డీఎస్ సంస్థ ద్వారా సేవలందిస్తున్న చిన్నమ్మ తామస్, సఖి కేంద్రం శ్రీలక్ష్మి, ఇరిగేషన్ శాఖకు చెందిన సుకన్య, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు సునీతారాణి, డెంటల్ డాక్టర్ శ్వేత, లీగల్ సెల్ ద్వారా సేవలందిస్తున్న విజయలక్ష్మి తదితరులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు, వారణాసి కల్పన, రాష్ట్ర నాయకుడు కేతూరి బుడ్డన్న, జిల్లా కోశాధికారి కుమారస్వామి, మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు అలివేలమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మమ్మ, మాజీ ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కవితతో పాటు తాజా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు సత్య తిరుపతి యాదవ్, దంతాజు కాంచన,చిన్నమ్మ తదితరులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన టిడిపి నాయకులు.

- **నూతన దంపతులను ఆశీర్వదించిన టిడిపి నాయకులు.**
- **మంత్రాలయం నియోజకవర్గం సింగిల్ విండో సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి**

**పెద్దకడబూర్ మార్చి 8(ప్రజాక్షేత్రం):**

పెద్ద కడుబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో చెక్కర రంగన్న కుమారుడు పెళ్లికి మంత్రాలయం నియోజకవర్గం ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి సోదరుడు మంత్రాలయం నియోజకవర్గం సింగిల్ విండో సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, బసలదొడ్డి ఈరన్న, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఈ సందర్భంగా చక్కెర రంగన్న మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గం ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి, బసలదొడ్డి ఈరన్న ఈ వేడుకకు హాజరై నూతన వధూవరులైన నా కుమారుడు నా కోడలను ఆశీర్వదించడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దశరథ రాముడు,రామాంజనేయులు, తలారిఅంజి, ముచ్చిగిరి ఈరన్న, మునేయప్ప,రాఘవరెడ్డి, సంజీవయ్య,హనుమపురం రాజు, లోకదాస్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కన్న తండ్రే ముగ్గురు పిల్లలకు కాల యముడు

**కామారెడ్డి జిల్లా మార్చి 08 (ప్రజాక్షేత్రం):**

కన్న పిల్లల బాగోగులు చూసుకుని వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన తండ్రే వారి పాలిట కాలయముడయ్యాడు.

**కన్న పిల్లల బాగోగులు చూసుకుని**

వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన తండ్రే వారి పాలిట కాలయముడయ్యాడు. అభం శుభం తెలియని ముగ్గురు చిన్నారులు చాక్లెట్లు కొనిస్తానని నమ్మించిన తండ్రి మాట విని ఆటోలో వెళ్లడమే వారికి నిండు నూరేళ్ళు నిండి పోయాయి. ఎక్కడికి తీసుకు వెళుతున్నాడు ఏమి చేస్తాడో తెలియని వారు తండ్రి మాట విని వెంట వెళ్లగా ముగ్గురు పిల్లలను కన్న ప్రేమను పక్కన పెట్టి కర్కషంగా చెరువులో తోసేసి హత్య చేసి ఏమీ తెలియనట్టుగా వచ్చి భార్యతో ముగ్గురు పిల్లలు కనిపించడం లేదంటూ అమాయకంగా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల కదలికలు ఆరా తీయడంతో పాటు పోలీసుల స్టైల్లో తండ్రిని విచారించడంతో అసలు విషయం బయటపడింది. తండ్రి ముగ్గురు పిల్లలను ఆటోలో తీసుకువెళ్లి చెరువులో తోసేసి హత్య చేసినట్టుగా పోలీసులు ధృవీకరించి ముగ్గురు పిల్లల శవాలను బయటకు తీశారు.

**సంఘటన వివరాలు ఇలా...**

కామారెడ్డి పట్టణంలోని ఆర్బీ నగర్ కాలనీకి చెందిన సబీనా, ఇస్మాయిల్ దంపతులకు సిపాత్ (8), అయాత్ (7), మరియం (5) అనే ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. తండ్రి ఇస్మాయిల్ ఆటో డ్రైవర్గా పని చేస్తుండగా తల్లి సబీనా పలు ఇళ్లలో పాచి పనులు చేసేది. అయితే వీరి సంపాదన అంతంత మాత్రమే కావడంతో కుటుంబ పోషణ భారం ఎక్కువ అవుతుందని భావించిన తండ్రి ముగ్గురు కూతుళ్లను తమ నుంచి అడ్డు తొలగించుకోవాలని భావించాడు. పథకం ప్రకారం ముగ్గురు పిల్లలను ఆటోలో తీసుకువెళ్లి కిరాణా షాపులో తినడానికి కావాల్సిన చాకోలెట్స్ కొనిచ్చి కామారెడ్డి చెరువు వదక వెళ్లినట్లుగా సమాచారం.అనుకున్నట్టుగానే ఇస్మాయిల్ ముగ్గురు పిల్లలను చెరువులోకి తోసేశాడు.

**ఇంటికి వచ్చి కట్టుకథ...**


ముగ్గురు పిల్లలను తీసుకువెళ్లిన తండ్రి ఇస్మాయిల్ పిల్లలతో పాటు అతను కూడా ఇంటికి రాకపోయేసరికి తల్లి సబీనా ఇస్మాయిల్కు ఫోన్ చేసింది. దీంతో కిరాణా షాప్ లో పిల్లలకు కావలసిన సామాను కొనివ్వగా వారు ఇంటికి వెళ్లారని, తాను ఆటో తీసుకుని పాత బస్టాండ్ వెళ్లిపోయానని నమ్మించాడు. సబీనాకు అనుమానం రాకుండా ఉండేందుకు ఇంటికి వచ్చిన ఇస్మాయిల్ పిల్లలను చుట్టుపక్కల వెతికారు. చివరికి పిల్లలు కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**ప్రత్యేక బృందాలతో పోలీసుల గాలింపు**

ముగ్గురు పిల్లలు మిస్సింగ్ అయ్యారని ఫిర్యాదు స్వీకరించిన కామారెడ్డి డీఎస్పీ చైతన్య రెడ్డి మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా విచారణ చేపట్టారు. సీసీ కెమెరాలో పిల్లలు ఆటో ఎక్కినట్లుగా పోలీసులు గుర్తించారు. తర్వాత ఎక్కడికి తీసుకు వెళ్ళింది సీసీ కెమెరాల్లో నమోదు కాకపోవడంతో పోలీసులు తండ్రిని అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో తండ్రి ఇస్మాయిల్ పిల్లలను చెరువులో తోసి హత్య చేసినట్లుగా ఒప్పుకున్నాడు. దాంతో పోలీసులు చెరువులో మృతదేహాల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి 10.30 వరకు అయాత్, మరియం మృతదేహాలు లభ్యం కాగా సిపాత్ మృతదేహం లభ్యం కాకపోవడంతో అర్ధరాత్రి వరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి 12 గంటల తర్వాత సిపాత్ మృతదేహం కూడా లభ్యమైంది. దీంతో ముగ్గురు మృతదేహాలు లభ్యమయ్యాయి.

**ఇంటి నుంచి వెళ్లిన చిన్నారులు విగత జీవులుగా లభ్యం...**

ఉదయం తండ్రితో కలిసి ఆటోలో కిరాణా షాపుకు అని ఇంటి నుంచి వెళ్లిన ముగ్గురు చిన్నారులు అర్ధరాత్రి వరకు విగతా జీవులుగా చెరువులో లభ్యం కావడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతదేహాలను కామారెడ్డి జీజీహెచ్ పోస్టుమార్టం నిమిత్తం తరలించగా అక్కడికి భారీ ఎత్తున కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజలు చేరుకొని విలపించారు. ఆసుపత్రి ఆవరణంలో వారి రోధనలు మిన్నంటాయి.



**తండ్రి ఆటో డ్రైవర్,తల్లి పాచి పనులు చేసే**

హత్యకు గురైన ముగ్గురు పిల్లల తండ్రి ఆటో డ్రైవర్గా పని చేస్తుండగా.. తల్లి పలువురి ఇళ్లలో పాచి పనులు చేస్తుండేది.. అయితే వీరికి అప్పులు లేకున్నప్పటికీ ముగ్గురు పిల్లలతో కలిపి కుటుంబ పోషణ తల్లిదండ్రులకు భారంగా మారింది.ఈ క్రమంలో వీరికి ముగ్గురు కూడా ఆడపిల్లలే కావడంతో ఆ తండ్రి కఠిన నిర్ణయం తీసుకున్నాడు. పిల్లలను పోషించే స్థోమత లేని తండ్రి పిల్లలను ఎలాగైనా వదిలించుకోవాలనుకున్నాడు.శనివారం తన పిల్లలను ఆటోలో తీసుకుని కామారెడ్డి పెద్ద చెరువు వద్దకు తీసుకెళ్లి వారిని చెరువులో తోసి హత్య చేసి ఏమీ తెలియనట్టుగా తన పిల్లలు కనిపించడం లేదని నటిస్తూ భార్యతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అనుమానం వచ్చి తండ్రిని తమ స్టైల్ లో విచారణ చేయగా అసలు విషయం బయటపడింది.

# బూర్గంపాడు మండల కేంద్రంలోని సిహెచ్ లో నూతన హెచ్ పి వి (హ్యూమన్ పంపిలోమా వ్యాక్సిన్) కేంద్రాన్ని ప్రారంభించిన బూర్గంపాడు సర్పంచ్ మందా నాగరాజు



**బూర్గంపాడు మార్చి 08(ప్రజాక్షేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు నూతనంగా ప్రారంభించబడిన హెచ్ పి వి వ్యాక్సిన్ (హ్యూమన్ పంపిలోమా వ్యాక్సిన్ ) ఈ వ్యాక్సిన్ 14 సంవత్సరాల నిండిన బాలికలకు ఫ్యూచర్లో గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ అవకాశాన్ని మండలంలోని ప్రతి కుటుంబంలోని 14 సంవత్సరాల నిండిన బాలికల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు సర్పంచ్ మంద నాగరాజు బూర్గంపాడు ఎంపీడీవో జమాల్ రెడ్డి బూర్గంపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ ముక్కంటేశ్వరావు మండల పరిషత్ కార్యాలయం సి ఓ ఎస్ రవి కుమార్ బూర్గంపాడు హెల్త్ ఆఫీసర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్టాఫ్ మైనార్టీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చీరాల ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్ కేసు నిందితుడు అరెస్ట్

**వేటపాలెం మార్చి 8 (ప్రజాక్షేత్రం):**

బాపట్ల జిల్లా వేటపాలెం మండలం వేటపాలెం పోలీస్ స్టేషన్లో ఆదివారం రూరల్ సీఐ శేషగిరిరావు, ఎస్సై జనార్ధన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరాల ప్రాంతాల్లో మహిళల మెడలోని బంగారు గొలుసులు దొంగిలించిన నిందితుడు గరిక సుబ్బరాజును వేటపాలెం పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. స్థానిక మండలంలోని ఆమోదగిరిపట్నం, రామన్నపేట ప్రాంతాల్లో జరిగిన చోరీలపై విచారణ చేపట్టిన పోలీసులు సీసీటీవీ దృశ్యాలు మరియు స్థానిక సమాచారం ఆధారంగా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి సుమారు రూ.7.8 లక్షల విలువైన 42 గ్రాముల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల నమోదైన ఫిర్యాదులపై కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టుకు తరలించినట్లు సీఐ తెలిపారు.






# ఈశ్వర మార్కండేయ మందిరంలో శ్రీ వీరభద్ర స్వామి జయంతి

**సంగారెడ్డి మార్చి 8(ప్రజాక్షేత్రం):**


సదాశివపేట పట్టణంలోని ఈశ్వర మార్కండేయ మందిరంలో ఆదివారము రోజున శ్రీ వీరభద్రస్వామి వారి జయంతిని పూరస్కరించుకొని 8 గంటలకు అభీషేకము,9 గంటలకు గణపతి హోమం, తదుపరి 12 గంటలకు అన్న ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారాయణలకు, వైస్ చైర్మన్ రేణుక చిరంజీవిలకు మరియు కౌన్సిలర్లు పులిమామిడి మమత రాజు, అరుణ్ కుమార్, బిట్ల నికిత ప్రేమ్,నర్సిములు,అనిత విష్ణువర్ధన్ లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

# ప్రజాఆరోగ్యమే ధ్యేయంగా ఎమ్మెల్యే పాయం అడుగులు...!!

- **నిరుపేద ఆడబిడ్డకు 5_ లక్షల ఎల్ ఓ సి మంజూరు**

**బూర్గంపాడు మార్చి 08 (ప్రజాక్షేత్రం):**

బూర్గంపాడు గ్రామ పంచాయతీకి చెందిన శ్రీ బయ్యా రాము సతీమణి శ్రీమతి బయ్యా జ్యోతి ఇటీవల అనారోగ్యకారణంతో భాదపడుతుండగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ప్రముఖ నిమ్స్ వైద్యశాల నందు చికిత్స పొందుతున్న సందర్భంగా స్థానిక పార్టీ నాయకులు భజన ప్రసాద్ కుమార్ సమన్వయంతో సుమారు రూ.5 లక్షల విలువగల ఎల్ ఓ సి ని సదురుబాధితురాలికి అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న నియోజకవర్గ ప్రజలఆరోగ్య ప్రధాత నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు



Lr.No. 2311 /LOC /MLA-PPK/2026 Date: 08-03-2026

To

Shri Anumula Revanth Reddy Garu,
The Hon'ble Chief Minister,
Government of Telangana,
HYDERABAD.

Respected Sir,

I am submitting herewith the application of BAYYA JYOTHI, W/o Sri. BAYYA RAMU, Age :40 Years is seeking financial assistance from chief minister's Relief Fund for the cost of treatment / surgery. The following are the details.

| Name & Address | Name of the Hospital | Amount Incurred |
|---|---|---|
| H.No.1-1-9, Burgampahad Village, Burgampahad Mandal, Bhadradri Kothagudem Dist., PIN-507114 | N.I.M.S. HOSPITAL Panjagutta, Hyderabad-500082 | Rs. 5,00,000/- |


Necessary original estimation copy and copies of Aadhar Card, White Ration Card, of the patient are enclosed herewith.

humanitarian As the applicant belongs to the poor family, I would recommend the case for your sympathetic consideration on grounds, please issue the LOC at the earliest.

With the regards,

Yours faithfully
P. V... 8/3/26
(PAYAM VENKATESWARLU)
M.L.A
110 – Pinapaka Assembly Constituency.





# మహిళా దినోత్సవం రోజున మాజీ గన్‌మెన్ బండారు సుదర్శన్ ఇంటికి అనుకోని అతిథిగా వచ్చిన ఐఏఎస్ అధికారి టీ కె శ్రీదేవి.



**వనపర్తి,మార్చి 8 (ప్రజాక్షేత్రం):**

మహిళా దినోత్సవం సందర్భంగా వనపర్తిలో ఆదివారం హృదయాలను హత్తుకునే అరుదైన సంఘటన చోటుచేసుకుంది. గతంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు కలెక్టర్‌గా పనిచేసి ప్రజల మన్ననలు పొందిన ఐఏఎస్ అధికారి టికే శ్రీదేవి అనుకోని అతిథిగా తన మాజీ గన్‌మెన్ ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి ఆనందాన్ని పరిచారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ డైరెక్టర్‌గా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీదేవి శుభకార్య కార్యక్రమం నిమిత్తం వనపర్తి పట్టణానికి ఆదివారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో తన వద్ద గన్‌మెన్‌గా విధులు నిర్వహించిన వనపర్తి జిల్లా పోలీస్ హెడ్ కానిస్టేబుల్ బండారు సుదర్శన్ ఆహ్వానం పలికిన వెంటనే ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా వారి ఇంటికి చేరుకున్న శ్రీదేవి తన సరళత, వినయంతో అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. ఒక ఉన్నత స్థాయి ఐఏఎస్ అధికారి ఇలా చిన్న స్థాయి పోలీస్ సిబ్బంది ఇంటికి స్వయంగా వెళ్లడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఇంటి వద్దకు చేరుకున్న ఆమెను సుదర్శన్ కుటుంబ సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుదర్శన్ కుటుంబ సభ్యులు ఆమెకు చిన్న సత్కారం చేయాలని ప్రయత్నించగా, ఆమె చిరునవ్వుతో స్పందిస్తూ ఎంతో సరళంగా వ్యవహరించారు. అంతేకాకుండా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కుటుంబంలోని మహిళలను ప్రత్యేకంగా సత్కరించారు. సుదర్శన్ చెల్లెలు శ్రీదేవి, మరదలు కౌన్సిలర్ గా గెలుపొందిన విజయలక్ష్మి, తల్లి కళవతమ్మను ఆమె శాలువాలతో సత్కరించి తన ఆప్యాయతను చాటుకున్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కుటుంబంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని ఆమె పేర్కొన్నారు. మహిళా దినోత్సవం రోజున ఇలాంటి కుటుంబాన్ని కలవడం తనకు కూడా ఆనందంగా ఉందని చెప్పారు. కొద్దిసేపు కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడిన శ్రీదేవి వారి క్షేమాన్ని తెలుసుకున్నారు. గతంలో కలెక్టర్‌గా పనిచేసిన రోజుల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సుదర్శన్ సేవలను ప్రశంసించారు. తమతో విధులు నిర్వహించిన సిబ్బందిని మరచిపోకుండా గుర్తు పెట్టుకోవడం ఆమె వ్యక్తిత్వానికి నిదర్శనమని అక్కడి వారు అభినందించారు. ఈ అనుకోని సందర్శనతో సుదర్శన్ కుటుంబం ఆనందంతో ఉప్పొంగిపోయింది. ఒక ఉన్నతాధికారి తమ ఇంటికి వచ్చి ఆశీర్వదించడం జీవితంలో మర్చిపోలేని క్షణమని వారు తెలిపారు. మహిళా దినోత్సవం రోజున తమ ఇంటికి విచ్చేసి మహిళలను సత్కరించడం తమ కుటుంబానికి మరింత గౌరవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండారు సుదర్శన్ కుటుంబ సభ్యులు ఐఏఎస్ అధికారి టికే శ్రీదేవి కి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు.వనపర్తిలో ఆదివారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.






## అఖిల భారత యాదవ మహాసభ శంఖారావం కార్యక్రమంలో పాల్గొన్న చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య .

**చీరాల మార్చి 8 (ప్రజాక్షేత్రం):** విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో యాదవ క్షత్రియ శంఖారావం కార్యక్రమంలో పాల్గొన్న చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ..ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తూ తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి విద్యా బోధన అందివ్వాలని యాదవుల స్థితిగతులు మారాలంటే కేవలం విద్యతోనే ముడిపడి ఉంటుందని అదేవిధంగా పూర్వం నుంచి వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను రాబోవు తరాలకు గుర్తుండే విధంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు నేర్పించాలని ముఖ్యంగా మహిళలు ఆడపిల్లలను విద్యాభ్యాసం మరియు ఆరోగ్యంగా ఉండే విధంగా తీర్చిదిద్దాలన్నారు. యాదవ కులస్తులు విద్య వైద్య వ్యాపార రాజకీయ వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని మంచి ఉన్నత స్థాయికి చేరాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జాతియా యాదవ సంఘం అధ్యక్షుడు ఉత్తరప్రదేశ్ మహేష్ యాదవ్ , రాష్ట్ర యాదవ సంగం అధ్యక్షుడు లాక వెంగల రావు యాదవ్, జాతియా యాదవ్ సంఘం ఉపాధ్యక్షులు అన్న రామచంద్ర యాదవ,శ్రీ సత్యసాయి జిల్లా యాదవ్ సంగం అధ్యక్షుడు లక్ష్మి నరసప్ప, రాష్ట్ర యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి అడ్వాకెట్ గుండుమల రాధాకృష్ణ , జిల్లా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి నరసింహా యాదవ్, రాష్ట్ర మొత్తం యాదవ సంఘం అధ్యక్షులు,నాయకులు పాల్గొన్నారు.



## పెంచిన వంట గ్యాస్ ధరను ఉపసంహరించుకోవాలి

- **సిపిఎం కూకట్ పల్లి మండల కమిటీ డిమాండ్**

**కూకట్ పల్లి, మార్చి 8 (ప్రజాక్షేత్రం):** పెంచిన వంట గ్యాస్ ధరను మరియు వాణిజ్య సిలిండర్ ధరను ఉపసంహరించుకోవాలని కోరుతూ సిపిఎం కూకట్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వెంకట్రావు నగర్ కాలనీలో మరియు హనుమాన్ నగర్ బస్తీలో ఆదివారం నిరసనలు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యవర్గ సభ్యులు ఐ రాజశేఖర్ కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్ మండల కమిటీ నాయకులు పల్లి ధర్మారావు సిఐ టీ యు నాయకులు బోరెల్లి రాములు డివైఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి చైతన్య పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ రెండు దేశాలు కలిసి ఇరాన్ పై కక్షపూరితంగా దాడి చేస్తూ యుద్ధాలను కొనసాగిస్తున్నదని దీని మూలంగా చమురు గ్యాస్ ధరలు కోతలు విధించబడినయని దీంతో కేంద్ర బిజెపి ప్రభుత్వం అక్క పై తాటికాయ పడ్డట్టుగా వంటగ్యాస్ ధర 60 రూపాయలకు పెంచుతూ అలాగే వాణిజ్య సిలిండర్ ధర 115 రూపాయలకు పెంచుతూ మూల్గే నక్క పై తాటికాయ పడ్డట్టు సామాన్యులపై భారాలు మోపోతుందన్నారు. ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ఏమి కొనలేని తినలేని పరిస్థితిలో చాలీచాలని జీతాలతో సామాన్య ప్రజలు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని ఇప్పుడు చమురు ధరలు గ్యాస్ ధరలు పెంచి మరింత భారం వేసిందన్నారు. అందుకే యుద్ధాలు వద్దు శాంతి ముద్దు అని సిపిఎం పార్టీ ఎప్పటినుంచో హెచ్చరిస్తున్న మోడీ మాత్రం ఇజ్రాయిల్ తో ట్రంప్ తో దోస్తీ చేస్తూ మన విదేశాంగ విధానాన్ని తాకట్టు పెట్టిందని అన్నారు ఇప్పటికైనా మేల్కొని యుద్ధాలను ఖండించాలని, శాంతిని కోరాలని డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జయపాల్,జై శివ, హేమ,లక్ష్మి ,ఆదర్శ మల్లమ్మ అభిలాష్ నందిని జాన్ వెస్లీ కృష్ణారావు బాల్రాజ్ త్రివేణి, లక్ష్మీనారాయణ,జ్యోతి,పార్వతి, భారతి,రజిత,బేగం,జ్యోతి,శ్రీదేవి, కాలమ్మ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**శంకర్ పల్లి మార్చి 08(ప్రజాక్షేత్రం):** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో గల ఫతేపూర్ లో ఆదివారం రాత్రి స్థానిక కంపెనీలో మధ్యాహ్నం డ్యూటీ ముగించుకుని టంగుటూరు గ్రామానికి తిరుగు ప్రయాణం అవుతుండగా గా ఫతేపూర్ వద్ద టాటా హరియర్ వెహికల్ నెంబర్ టిఎస్07 హెచ్ డబ్ల్యూ 9077 అధిక వేగంతో వచ్చి టిఎస్ 34 ఎఫ్ 8759 ద్విచక్ర వాహనం ఢీకొట్టగా బూడిదకింద నర్సింలు 45 సంవత్సరాల వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు. భార్య లలిత ఫిర్యాదు మేరకు శంకర్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రి కి తరలించారు.



## బాపట్ల జిల్లాలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

- **ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శక్తి స్టాల్**
- **మహిళలకు పటిష్ట భద్రత కల్పించేందుకు జిల్లాలో 5 శక్తి బృందాలను ఏర్పాటు చేశాం.**
- **జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపిఎస్**

**బాపట్ల మార్చి 8 (ప్రజాక్షేత్రం):** మహిళల భద్రత, సాధికారత కల్పనకు, నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ అంకితభావంతో విధులు నిర్వహిస్తోందని జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. ఆదివారం బాపట్ల పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్లో జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐఏఎస్, ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, ఎమ్మెల్సీ పోతుల సునీత, బాపట్ల డీఎస్పీ పి.జగదీష్ నాయక్, ఇతర ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన "శక్తి స్టాల్" ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలకు రక్షణ కల్పించే శక్తి యాప్ వినియోగం, జిల్లాలో పనిచేస్తున్న 5 శక్తి బృందాల పనితీరు, శక్తి వాట్సాప్ నంబర్ వంటి వివరాలను స్టాల్ ద్వారా ప్రజలకు వివరించారు. మహిళా సాధికారత వారోత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన చీరాల వై.ఏ. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు పి పావన శ్రియ, వి.శ్రీలత, వేమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సిహెచ్. లాస్య బహుమతులు అందుకున్నారు. అలాగే చిత్రలేఖనం పోటీల్లో విజేతలుగా నిలిచిన రేపల్లె ఐ.ఆర్.ఇ.ఎఫ్ కళాశాల విద్యార్థినులు జి.మనీష, వి.లిఖిత, స్టూవర్టుపురంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి కె.కార్తీక్ లు జిల్లా కలెక్టర్, ఎస్పీల చేతుల మీదుగా పురస్కారాలు స్వీకరించారు. వీటితో పాటు విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా పోలీస్ అధికారులు బాపట్ల టౌన్ ఎస్.ఐ షేక్ నస్రీన్, ఏ.ఆర్ విభాగంలోని ఆర్.ఎస్.ఐ ఎం.శ్రావ్య, శక్తి టీమ్ కానిస్టేబుల్ సిహెచ్. వెన్నెలలను అధికారులు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళలకు, విద్యార్థినులకు, మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ గారు శుభాకాంక్షలు తెలిపారు. మహిళ లేనిదే సృష్టి లేదని, 1908లో న్యూయార్క్ వీధుల్లో మహిళా కార్మికులు చేసిన పోరాట ఫలితంగా 1975లో ఐక్యరాజ్యసమితి అధికారిక ప్రకటనతో ప్రపంచవ్యాప్త పండుగగా మారిందని గుర్తుచేశారు. ప్రతి మహిళా చదువుకోవాలని, విజ్ఞానంతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమని ఆకాంక్షించారు. మహిళల భద్రత, సాధికారత కోసం బాపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందన్నారు. దీనిలో భాగంగానే మార్చి 1 నుండి 7వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా మహిళా సాధికారత వారోత్సవాలను నిర్వహించామన్నారు. పాఠశాల, కళాశాలల విద్యార్థులకు ఈ వారోత్సవాల్లో భాగంగా వ్యాస రచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలు, ఓపెన్ హౌస్, వైద్య శిబిరాలు వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో "మహిళా హెల్ప్ డెస్క్"లను ఏర్పాటు చేశామన్నారు. పోలీస్ స్టేషన్‌కు రావడానికి ఇబ్బంది పడే వారి కోసం "సఖి వన్ స్టాప్ సెంటర్", 181 హెల్ప్ లైన్ నంబర్ అందుబాటులో ఉన్నాయన్నారు. సమస్యలు ఉన్నవారు నేరుగా 181 హెల్ప్ లైన్ నంబర్‌ను సంప్రదించవచ్చని సూచించారు. జిల్లాలో 5 శక్తి బృందాలు నిరంతరం నిర్వహిస్తున్నాయని, ఇప్పటి వరకు 1,078 SOS కాల్స్‌కు వేగంగా స్పందించి సహాయం అందించాయన్నారు. జిల్లాలో 25,507 మంది శక్తి యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకున్నారని, పోక్సో (POCSO) వంటి కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. మహిళా సంబంధిత 13 కేసులలో నిందితులకు జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు. అందులో 3 లైఫ్, 20 సంవత్సరాలు, 10 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షలు ఉన్నాయన్నారు. మహిళలకు సురక్షితమైన సమాజాన్ని అందించడమే పోలీస్ శాఖ లక్ష్యమని, ఏ సమస్య ఉన్నా 24 గంటలూ పోలీసులను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు.






## గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా తప్పనిసరి.

- **ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**
- **జిల్లాలో తొలి రోజే 72 మంది బాలికలకు హెచ్‌పీవీ టీకా**


**మల్కాజ్గిరి,మార్చి 8(ప్రజాక్షేత్రం):** మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లాలో బాలికల ఆరోగ్య రక్షణకు కీలకమైన హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని ఆదివారం మల్కాజ్గిరి ఏరియా ఆసుపత్రిలో ప్రారంభించారు. కార్యక్రమాన్ని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల్లో గర్భాశయ క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ టీకా ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. 14 సంవత్సరాల బాలికలు తప్పనిసరిగా ఈ టీకా వేయించుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప ఆరోగ్య కేంద్రాలకు తీసుకువచ్చి టీకా వేయించుకోవాలని సూచించారు. వైద్య విద్యా సంచాలకత్వం, తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఆసుపత్రుల్లో ఈ టీకా కార్యక్రమం కొనసాగుతుందని వైద్యులు తెలిపారు. ప్రతి పని దినంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు టీకా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ వి. కౌశిక్ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం జిల్లాలో మొత్తం 72 మంది బాలికలకు టీకా అందించారు. మల్కాజ్గిరి ఏరియా ఆసుపత్రి, కుత్బుల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 42 మంది, మెడ్చల్ సీహెచ్‌సీలో 20 మంది, ఘట్‌కేసర్ సీహెచ్‌సీలో 10 మంది బాలికలు టీకా పొందారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్యాధికారి ఎం. లావణ్య, వైద్యులు,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.అర్హులైన బాలికలను గుర్తించి సమీప టీకా కేంద్రాలకు తీసుకురావాలని ఆశా,ఏఎన్ఎమ్ సిబ్బందికి అధికారులు సూచించారు.




## ప్రతి మహిళను గౌరవించడం మన కర్తవ్యం

- **మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్**

**మహేశ్వరం, మార్చి 08(ప్రజాక్షేత్రం):** ప్రతి మహిళను గౌరవించడం మన కర్తవ్యం అని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ అన్నారు. మహేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, ఆధ్వర్యములో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని , మహిళా లను ఘనంగా సన్మానించి, మహిళలందరి తో కలిసి కేక్ కట్ చేసి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మునగపాటి నవీన్, మాట్లాడుతూ మహిళలు లేనిదే సృష్టి లేదు ప్రతి మహిళ తన కుటుంబం కోసం అహర్నిశలు కృషి చేస్తూ తన తమ జీవితాలను తమయొక్క చిన్న చిన్న సంతోషాలను కూడా త్యాగం చేస్తూ తమ కుటుంబం కోసం పాటుపడుతుంది. అందుకే మహిళలు ఇంటికి దీపం ఇల్లాలు నానుడి ఉందని అన్నారు. అందువలన అందరం మహిళలను గౌరవించి కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో ఉపసర్పంచ్ జోరల రమేష్, మాజీ వైస్ ఎంపీపీ మునగపాటి స్వప్న నవీన్,మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం,వార్డు సభ్యులు టింగ్లికర్ బేబీ, పొల్కం సునీత, అవులకడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ, షేక్ అజమ్, కాడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరబాబు, సున్నం స్వప్న , జటావత్ రుకేష్, రెవెల్లె చంద్రమౌళి, నాయకులు కర్రోళ్ళ చంద్రయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, కావలి చంద్రయ్య పంచాయతీ కార్యదర్శి సుజాత, గ్రామ పంచాయతీ సిబ్బంది. మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ నగరానికి భూగర్భ డ్రైయినేజీ మంజూరు...

- **సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ డా. కడియం కావ్య కృతజ్ఞతలు**

**జనగామ మర్చి 8 (ప్రజాక్షేత్రం )** వరంగల్ మహానగరానికి భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ (అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ) ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.5,257.20 కోట్లకు పాలనాపరమైన మంజూరు ఇవ్వడం పట్ల శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి *వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ మహానగరానికి భూగర్భ డ్రైయినేజీ ప్రాజెక్టు మంజూరు చేయడం ద్వారా దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ప్రజల కలను ముఖ్యమంత్రి నెరవేర్చారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి గారు వరంగల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో రెండో ప్రధాన నగరంగా వరంగల్ మహానగరాన్ని అభివృద్ధి చేస్తామని ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నారని ఎంపీ తెలిపారు. మౌలిక సదుపాయాలు, వైద్య, విద్య, రవాణా తదితర అన్ని రంగాల్లో వరంగల్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందని ఎంపీ అన్నారు. భూగర్భ డ్రైయినేజీ ప్రాజెక్టు అమలుతో నగరంలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు వరద ముంపు సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు వరంగల్ మహానగర అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. వరంగల్‌ను రెండో రాజధానిగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పలు కీలక ప్రాజెక్టులను అమలు చేస్తున్నదని చెప్పారు. త్వరలోనే మామునూర్ ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని, అలాగే రైల్వే వ్యాగన్ ఫ్యాక్టరీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ స్థాపనతో పాటు కాకతీయ టెక్స్‌టైల్ పరిశ్రమల ప్రారంభానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు అమలులోకి వస్తే వరంగల్ పారిశ్రామిక, ఆర్థిక రంగాల్లో కొత్త దశకు చేరుకుంటుందని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు.





## జగదాంబ దేవి,సేవాలాల్ మహారాజ్ మందిరం 22 వ వార్షికోత్సవం వేడుకలో పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్

**కామారెడ్డి జిల్లా మార్చి 08 (ప్రజాక్షేత్రం):**

వెంకటాపూర్,ఎల్లారెడ్డి నియోజకవర్గం జెకె తండా, బాన్సువాడ నియోజకవర్గం ఎల్లారెడ్డి నియోజకవర్గం,వెంకటాపూర్ తండాలో బంజారాల ఆధ్యాత్మిక గురువులు బాబు సింగ్ మహారాజ్,బిక్షు మహారాజ్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ జగదాంబ దేవి ,సేవాలాల్ మహారాజ్ మందిరం 22 వ వార్షికోత్సవం సందర్భంగా జగదాంబ మాత, సేవలాల్ మహారాజ్ ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి వార్షికోత్సవ ఉత్సవాలలో ప్రధానమైన బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని బంజారా సంఘం నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన పోచారం భాస్కర్ రెడ్డి అనంతరం బాన్సువాడ గ్రామీణ మండలం జె కె తండాలో జగదాంబ మాత, సేవలాల్ మహారాజ్ మందిరం 11 వార్షికోత్సవ ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భాస్కర్ రెడ్డి పాల్గొన్న బాన్సువాడ,గాంధారి మండల ప్రజాప్రతినిధులు ,నాయకులు మరియు బంజారా సోదర సోదరీమణులు.



## సదాశివపేటలో నూతన కౌన్సిలర్లకు అయ్యప్ప సేవా సమితి మహిళా విభాగంఆధ్వర్యంలో ఘన సన్మానం

**సంగారెడ్డి మార్చి 8(ప్రజాక్షేత్రం):**

సదాశివపేట పట్టణంలో అయ్యప్ప సేవా సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన పురపాలక సంఘం కౌన్సిలర్లకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మహిళా విభాగం సభ్యులు చైర్మన్ మునిపల్లి అంజమ్మ, వైస్ చైర్మన్ రేణుక, కౌన్సిలర్లు పులి మామిడి మమత, పాతదొడ్డి అనిత, వైశాలి, గోపి ప్రియాంక, లక్ష్మీ ప్రియ, లావణ్య, ఉమారాణి, గౌరీదేవి, నిఖిత, రోజా పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా కౌన్సిలర్లు పనిచేసి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. సదాశివపేట అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని కోరారు. కౌన్సిలర్లు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజల సేవలో నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గోనె శంకర్,సుధాకర్, ఓదెల రవి,రాచన్న మరియు సభ్యులు పాల్గొన్నారు.





# ప్రజాక్షేత్రం ఎఫెక్ట్



- **రెండు రోజుల్లో చెత్త పేరుకుపోవడంతో ఇబ్బంది పడుతున్న స్కూల్ విద్యార్థులు? ప్రజాక్షేత్రం కథనానికి స్పందించిన అధికారులు**
- **ప్రజా సమస్యపై ప్రజాక్షేత్రం ఫోకస్...వెంటనే చర్యలు**
- **వార్తతో కథనంతో**

**శానిటేషన్ విభాగం అప్రమత్తం**

**కుత్బుల్లాపూర్,మార్చ్ 8 (ప్రజక్షేత్రం):**

“రెండు రోజులుగా చెత్త సేకరించకపోవడంతో ఇబ్బంది పడుతున్న స్కూల్ విద్యార్థులు ?” అనే శీర్షికతో ప్రజాక్షేత్రం దినపత్రికలో ప్రచురితమైన వార్తకు కొంపల్లి సర్కిల్ శానిటేషన్ అధికారులు స్పందించారు. రెండు రోజులుగా పేరుకుపోయి ప్రజలకు విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్న చెత్తను అధికారులు వెంటనే తొలగించి సమస్యను పరిష్కరించారు. స్థానికులు పలుమార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందన రాకపోవడంతో. ఈ విషయాన్ని ప్రజాక్షేత్రం దినపత్రిక వెలుగులోకి తీసుకువచ్చింది. పత్రికలో వార్త ప్రచురితమైన అనంతరం అధికారులు చర్యలు తీసుకుని చెత్తను తొలగించడంతో కాలనీవాసులు ఉపశమనం పొందారు. ప్రజా సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేసిన ప్రజక్షేత్రం దినపత్రిక యాజమాన్యానికి స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.









రెండు రోజులుగా చెత్త సేకరించకపోవడంతో ఇబ్బంది పడుతున్న స్కూల్ విద్యార్థులు

- స్కూల్ పక్కనే చెత్త కుప్ప...పిల్లల ఆరోగ్యానికి ఎవరు బాధ్యత?
- "దుర్వాసనతో ఊపిరాడని పరిస్థితి...సూరారం లో చెత్త బీభత్సం!

కుత్బుల్లాపూర్,మార్చి 7 (ప్రజాక్షేత్రం):

కొంపల్లి సర్కిల్ పరిధిలోని సూరారం ప్రాంతంలో చెత్త పేరుకుపోవడం స్థానికులకు తలనొప్పిగా మారింది. బీమా గార్డెన్ సమీపంతో పాటు సాయిబాబా నగర్‌లో, మరాఠీ బస్తి కృష్ణవేణి స్కూల్ దగ్గర రెండు రోజులుగా చెత్త తొలగించకుండా అలాగే వదిలిపెట్టడంతో పరిస్థితి దారుణంగా మారింది. చెత్తలో కుళ్లిపోయిన ఆహార పదార్థాలు ఉండటంతో ఆ ప్రాంతంలో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. దీంతో ఈగలు, దోమలు, పందులు విపరీతంగా సంచరిస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజూ వాహనదారులు, పాదచారులు పెద్ద సంఖ్యలో ఈ మార్గం గుండా వెళ్లాల్సి వస్తుండటంతో అసౌకర్యం మరింత పెరిగింది. అదే ప్రాంతంలో స్కూల్ ఉండటంతో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెత్తను వెంటనే తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టాలని వారు అధికారులను కోరుతున్నారు. సానిటేషన్ విభాగం నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.



## మహిళ శక్తి – సమాజానికి దిశానిర్దేశం

- **కూకట్‌పల్లి కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు**

**కూకట్ పల్లి,మార్చి 8 (ప్రజాక్షేత్రం):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కేపీహెచ్‌బీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళల సాధికారత, సమాన హక్కులు, భద్రతపై చర్చిస్తూ నాయకులు మహిళల పాత్రను ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో మహిళకు అత్యున్నత స్థానం ఉందన్నారు. మహిళను శక్తి స్వరూపిణిగా పరిగణించే సంప్రదాయం మన సమాజంలో ఉందని పేర్కొన్నారు. అమ్మగా కుటుంబాన్ని నిలబెట్టే శక్తి, అక్కగా ఆప్యాయతను పంచే ప్రేమ, భార్యగా జీవితానికి అండగా నిలిచే ధైర్యం, సమాజానికి దిశానిర్దేశం చేసే నాయకత్వ లక్షణాలు మహిళల్లో సహజంగా ఉన్నాయని ఆమె తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తూ సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళల గౌరవం, భద్రత, సమాన హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. మహిళలకు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. మహిళలు బలంగా ఉంటేనే కుటుంబం బలపడుతుంది, కుటుంబం బలపడితేనే దేశం బలపడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వివిధ విభాగాల నాయకులు,మహిళా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ,మైనారిటీ,ఎస్సీ, బీసీ సెల్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా సహస్ర విజ్ఞాన్ కేంద్రం ప్రైమరీ స్కూల్ ప్రారంభించిన మద్దులూరి మహేంద్రనాథ్

**చీరాల,మార్చి 8(ప్రజాక్షేత్రం):**

చీరాల నియోజకవర్గం, జాండ్రపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన సహస్ర విజ్ఞాన్ కేంద్రం ప్రైమరి ఇంగ్లీష్ మీడియం స్కూల్" ప్రారంభోత్సవ వేడుక ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దూలూరి మహేంద్ర నాథ్, జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేయడం ద్వారా పాఠశాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మహేంద్ర నాథ్ ప్రసంగిస్తూ, విద్యారంగంలో వస్తున్న మార్పులను స్వాగతిస్తూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ విద్య అందాల్సిన అవసరం ఉందన్నారు. జాండ్రపేట దాని చుట్టుపక్కల ప్రాంత ప్రజల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, సహస్ర విజ్ఞాన్ కేంద్రం యాజమాన్యం తక్కువ ఫీజులతో, కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇది ఈ ప్రాంతంలోని మధ్యతరగతి, పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. సహస్ర విజ్ఞాన్ కేంద్రం యాజమాన్యం మాట్లాడుతూ, కేవలం పాఠ్యపుస్తకాల విద్యే కాకుండా, విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీయడం, నైతిక విలువలతో కూడిన విద్యను అందించడమే తమ సంస్థ ప్రధాన ధ్యేయమని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో, అత్యాధునిక వసతులతో బోధన సాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యావేత్తలు పట్టణంలోని పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చీరాల ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్ కేసు నిందితుడు అరెస్ట్

**వేటపాలెం మార్చి 8 (ప్రజా-క్షేత్రం):**





బాపట్ల జిల్లా వేటపాలెం మండలం వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో ఆదివారం రూరల్ సీఐ శేషగిరిరావు, ఎస్సై జనార్ధన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరాల ప్రాంతాల్లో మహిళల మెడలోని బంగారు గొలుసులు దొంగిలించిన నిందితుడు గరిక సుబ్బరాజును వేటపాలెం పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. స్థానిక మండలంలోని ఆమోదగిరిపట్నం, రామన్నపేట ప్రాంతాల్లో జరిగిన చోరీలపై విచారణ చేపట్టిన పోలీసులు సీసీటీవీ దృశ్యాలు మరియు స్థానిక సమాచారం ఆధారంగా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి సుమారు రూ.7.8 లక్షల విలువైన 42 గ్రాముల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల నమోదైన ఫిర్యాదులపై కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా 92 ఏళ్ల వృద్ధ మహిళకు ఘన సన్మానం.

**మక్తల్ మార్చి 8 (ప్రజాక్షేత్రం):**

ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు మున్సిపాలిటీ ఐదవ వార్డుకు చెందిన శ్రీమతి దండు చిన్నమ్మ, భర్త దండు కూర్మన్న దంపతులను ఘనంగా సత్కరించడం జరిగింది. దాదాపు 92 సంవత్సరాల వయస్సు గల ఈ వృద్ధ మహిళను ఐదో వార్డు కౌన్సిలర్ దండు శ్రీనివాసులు మరియు మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో దంపతులకు పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి వారి పట్ల గౌరవాన్ని తెలియజేశారు. గ్రామ ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మరియు మాజీ కౌన్సిలర్లు మాట్లాడుతూ శ్రీమతి దండు చిన్నమ్మ మహిళా దినోత్సవం సందర్భంగా సత్కరించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఇన్ని సంవత్సరాల వయస్సులో కూడా ఆరోగ్యంగా ఉండటం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అలాగే చిన్నమ్మ తమ కాలంలో ఎదుర్కొన్న కష్టాలు, కృషి, సరళమైన జీవన విధానం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల గురించి వివరించారు. కష్టపడి పని చేయడం, సహజమైన ఆహారం తీసుకోవడం వలననే తాము ఇంత వయస్సులో కూడా ఆరోగ్యంగా ఉన్నామని చెప్పారు. వారి జీవితం నేటి యువతకు కూడా స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, నాయకులు చిన్నమ్మ దీవెనలు తీసుకొని ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కోసం శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు సమాజ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, మహిళల గౌరవాన్ని కాపాడుతూ మరింత ప్రోత్సాహం ఇవ్వాలని నాయకులు పిలుపునిచ్చారు.







## పెద్దకడబూరు లో ఘనంగా మహిళల దినోత్సవం వేడుకలు..!

- సమాజ ప్రగతిలో భాగస్వాములైన మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
- మహిళా అభ్యున్నతికి పెద్దపీట,వేస్తున్న కూటమి ప్రభుత్వం
- కోసిగి మార్కెట్ యార్డ్ వైయస్ చైర్మన్ బొగ్గుల తిక్కన్న.

**పెద్దకడబూర్ మార్చి 8(ప్రజాక్షేత్రం)**

ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళా హక్కులు,సమానత్వం మరియు సాధికారతకు ప్రతిగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులుబొగ్గుల తిక్కన్న కార్తికేయ తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి, యన్. ఆర్. కె. ఆర్. మంత్రాలయం ఇన్చార్జ్ ఎన్.ఆర్. ఆర్. ఆదేశాల మేరకు, పెద్దకడబూరు మండల తెలుగు యూత్ నాయకులు జె.హనుమంతు. యం.రామన్న ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన పెద్దకడబూరు సచివాలయం2 నందు స్థానిక సి.యస్. ఐ. గురువులమ్మ యస్. బేబి ప్రియదర్శిని వారికి, అంగన్వాడీ టీచర్స్, యన్. సుకన్య. కె. చిట్టెమ్మ. యం. జయమ్మ., డి. వెంకటలక్ష్మి , యం.ఆదిలక్ష్మి , లకీ పూలమాలలు, సత్కరించి మహిళా దినోత్సవం శుభాకాంక్షలుతెలియజేశారు.

ఈ సందర్భంగా బొగ్గుల తిక్కన్న కార్తికేయ మాట్లాడుతూ స్త్రీలేకపోతే జననం లేదు, స్త్రీలేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదన్నారు. తల్లిగా, సోదరిగా, ,కుమార్తెగా, ఇల్లాలిగా, కుటుంబానికి వెన్నముకగా నిలవడమే కాకుండా విద్య,వైద్య, వ్యాపారం,అంతరిక్షం, రాజకీయం, ఇలా అన్ని రంగాల్లో మహిళలు తమప్రతిభను నిరూపించుకుంటున్నారన్నారు.

ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం,అనే నినాదాన్ని గౌరవిస్తూ మహిళ అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం తల్లికి వందనం, స్రీ శక్తి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, దీపం2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, ఎన్టీఆర్ భరోసా వితంతువు పింఛన్లను, అమలు చేస్తుందని మెగా డీఎస్సీ ద్వారా 7955 మంది మహిళలకు టీచర్ ఉద్యోగాలు 993 కానిస్టేబుల్స్ ఉద్యోగాలు ఇచ్చిందన్నారు.అంగన్వాడి ఆశ కార్యకర్తలకు గ్రాడ్యుటి అమలు చేయడమే కాకుండా ఐదు లక్షల మంది మహిళలను పారిశ్రామికవేతలుగా తయారు చేయడమే లక్ష్యంగా కాగా ఇప్పటికీ లక్ష మందిని పారిశ్రామికవేత్తలుగా చేశారనితెలిపారు. మహిళల అభ్యున్నతి భద్రత గౌరవం స్వేచ్ఛ కోసం, అవసరమైన కార్యక్రమాలన్నీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. మహిళా సాధికారిక విషయంలో మరిన్ని విజయాలు సాధించేందుకు అందరు ప్రభుత్వానికి సహకరించాలన్నారు ఈ కార్యక్రమంలో పోస్టల్ ఏజెంట్ ఎం రామన్న పాల్గొన్నారు.

## 99 రోజుల కార్యాచరణలో భాగంగా కొంపల్లిలో స్వచ్ఛత కార్యక్రమాలు వేగం

- స్వచ్ఛ సాథీలతో వ్యర్థ స్థలాల మ్యాపింగ్ ప్రారంభం
- మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు వైద్య శిబిరం

**కుత్బుల్లాపూర్,మార్చి 8 (ప్రజాక్షేత్రం):**

కొంపల్లి సర్కిల్ పరిధిలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మూడవ రోజు అయిన ఆదివారం పలు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యర్థ స్థలాలను (డంపింగ్ పాయింట్లు) గుర్తించి మ్యాపింగ్ చేయడం, స్వచ్ఛ సాథీ గ్రూపుల ద్వారా శుభ్రత కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. కార్యాచరణ ప్రణాళిక ప్రకారం కొంపల్లి సర్కిల్-56 పరిధిలో 20 స్వచ్ఛ సాథీ గ్రూపులతో కలిసి జివిపి పాయింట్లను మ్యాప్ చేశారు. ఈ గ్రూపుల్లో ఎస్ఎఫ్ఏలు, ఆర్పీలు మరియు 2 నుంచి 5 మంది స్వయం సహాయక సంఘం సభ్యులు పాల్గొన్నారు. సాయిబాబా నగర్‌లోని రాజీవ్ గృహ కల్ప ప్రాంతంలో స్వచ్ఛ సాథీ గ్రూపులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జివిపిల తొలగింపు, సి&డి వ్యర్థాల నిర్వహణ మరియు ఇంటింటికి డస్ట్‌బిన్‌ల నిర్వహణపై స్థానిక వాటాదారులకు అవగాహన కల్పించారు. మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ సాథీలు మరియు స్థానిక వాటాదారులతో కలిసి ఆరు పార్కులు మరియు వాటి పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. అలాగే శుభ్రం చేసిన జివిపి ప్రాంతాల్లో రంగోలీలు వేసి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పారిశుధ్య కార్మికుల కోసం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారంతో ప్రత్యేక వైద్య శిబిరం కూడా నిర్వహించారు. ఇదిలా ఉండగా కొంపల్లి సర్కిల్ కార్యాలయంలో ఆస్తి పన్ను వసూళ్ల కోసం “పరిష్కారం మేళా” నిర్వహించి పౌరులకు సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి డిసి కృష్ణారెడ్డి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# శ్రీ వాణి హైస్కూల్ లో మహిళా ఉపాధ్యాయులకు, సిబ్బందికి ఘనంగా సన్మానం

**మక్తల్ మార్చి 8(ప్రజాక్షేత్రం):**







సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక మరియు రాజకీయ రంగాలలో మహిళలు సాధించిన విజయాలను గౌరవిద్దాం శ్రీ వాణి హైస్కూల్ లో మహిళా ఉపాధ్యాయులకు, సిబ్బందికి ఘనంగా సన్మానంసామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ రంగాలలో మహిళలు సాధించిన విజయాలను గౌరవిద్దాం.ప్రిన్సిపాల్ వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వాణి హై స్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని (ఇంటర్నేషనల్ ' పురస్కరించుకొని పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల అడ్వైజర్ టీజే విశ్వేశ్వర్ మరియు పాఠశాల ప్రిన్సిపల్ గంగాధర్ మరియు లత మేడం మరియు విపి అభిలాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులకు మరియు సిబ్బందికి ఆత్మీయంగా సన్మానించుకొని,కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు శాంత,రాదామని, సంధ్య,, చైతన్య, రుచి తదితరులు మరియు ఉపాధ్యాయులు తెలుగు తిరుమలేష్ , నసీమ్ బేగ్, సతీష్,సుభాశీష్,వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం పాఠశాల అడ్వైజర్ టీ.జే విశ్వేశ్వర్ మరియు ప్రిన్సిపల్ , ఉపాధ్యాయినీలు మాట్లాడుతూ... ప్రస్తు తం మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తున్నారన్నారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళల్లో కాలానుగుణంగా చైతన్యం వస్తోందన్నారు. ఐక్యరాజ్యసమితి (ఉంది ) 2026 సంవత్సరానికి గాను హక్కులు. న్యాయం. చర్య. అందరు మహిళలు మరియు బాలికల కోసం (రైట్స్ . జస్టిస్ . యాక్షన్ . ఫర్ అల్ విమెన్ అండ్ గర్ల్స్ ) అనే థీమ్‌ను ప్రకటించింది అని తెలియచేస్తూ,స్త్రీ లేకుంటే జననం లేదు,స్త్రీ లేకుంటే సమాజం లేదు,స్త్రీ లేకుంటే భవిష్యత్తు లేదు,మనిషి మనుగడ లేదు . శ్లోకం: యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాయత్రైతాస్తు న పూజ్యంతే సర్వాస్తత్రాఫలా క్రియా అర్థం: ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువుంటారు.స్త్రీలు గౌరవించబడని చోట, చేసే అన్ని పనులు నిష్ఫలమవుతాయి. అని తెలియచేస్తూ ,"కార్యేషు దాసి, కరణేషు మంత్రి, భోజ్యేషు మాత" అని స్త్రీల యొక్క ఔన్నత్యాన్ని కొనియాడడం జరిగింది.. ప్రిన్సిపాల్

వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వాణి హై స్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని (ఇంటర్నేషనల్ Women's డే ) పురస్కరించుకొని పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



## షాపూర్ నగర్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా

**కుత్బుల్లాపూర్ మార్చి 8 (ప్రజాక్షేత్రం):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా షాపూర్ నగర్ డివిజన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ హాజరై మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రతి కుటుంబం పురోగతికి మహిళలే ప్రధాన బలమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు హేమలత రెడ్డి, పుప్పాల వాణి, డాక్టర్ హర్షిని కలిసి మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన మహిళలను శాలువాలతో సన్మానించి గౌరవం తెలియజేశారు. మహిళా దినోత్సవ కానుకగా హాజరైన మహిళలకు చీరలను పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని, మహిళలకు గౌరవం మరియు అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్తులో కూడా మహిళల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అధ్యక్షులు నేతి రాజా,పార్టీ ప్రధాన కార్యదర్శి సిద్దిక్,కాలనీ మాజీ అధ్యక్షులు చెక్క సురేష్ బాబు,సీనియర్ సిటిజన్ అధ్యక్షులు సాయి బాబా,రోషన్, రాజ్ కుమార్, రవికుమార్, ముకుందరావు,డేవిడ్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





## పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులపై నేడు ఇరిగేషన్ శాఖ తో సమీక్ష సమావేశంలో ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

**మహబూబ్ నగర్ జిల్లా మార్చి 08 (ప్రజాక్షేత్రం):**


పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులపై నేడు ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జల సౌధ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులు త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, కోయిల్ సాగర్ పెండింగ్ వర్క్స్, గతంలో ఐ.వి ఆర్.సెల్ కంపెనీ మధ్యలో వదిలేసిన కాలువ పెండింగ్ వర్క్ లను త్వరలో పూర్తి చేయాలని, శంకర్ సముద్రం ఆర్ అండ్ ఆర్ ఇష్యును పరిష్కరించి, భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి పెండింగ్ పనులు పూర్తి చేయాలని, పాలమూరు రంగారెడ్డి మెయిన్ కెనాల్ వర్క్స్ త్వరగా చేపట్టాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగ మహిళల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

**చీరాల మార్చి 08(ప్రజాక్షేత్రం) :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని దివ్యాంగుల పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దివ్యాంగుల పోరాట సమితి జిల్లా మహిళా అధ్యక్షురాలు సునీత అధ్యక్షుత వహించారు. ఈ కార్యక్రమానికి దివ్యాంగుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ నూకతోటి దత్తాత్రేయ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్, సెక్రెటరీ మంత్రునాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజంలో మహిళలు, ముఖ్యంగా దివ్యాంగ మహిళలు అనేక రకాల సామాజిక, ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. మహిళలకు సమాన హక్కులు, గౌరవం, అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం మరియు సమాజం కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగ మహిళలకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి జీవితాల్లో మార్పు తీసుకురావచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని, దివ్యాంగ మహిళల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక విధానాలు అవసరమని వారు తెలిపారు. దివ్యాంగుల హక్కుల పరిరక్షణ కోసం దివ్యాంగుల పోరాట సమితి ఎప్పటికప్పుడు పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల పాత్రను కొనియాడుతూ, సమాజ అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని నాయకులు అన్నారు. ఈ సందర్భంగా పలువురు దివ్యాంగ మహిళలను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్, సెక్రెటరీ మంత్రునాయక్, సహాయ కార్యదర్శి రంగారావు, గురవయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు సునీత, కార్యదర్శి కరిమున్నీసా తదితర మహిళా సభ్యులు పాల్గొన్నారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మహిళల ఐక్యతతో హక్కుల సాధన సాధ్యమవుతుందని పేర్కొన్నారు.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, A-20,Vambay Colony, Upparpally, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500048. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor: KPRAVEEN KUMAR. Phone number 9177920459, email id: prajakshetram1@gmail.com, https://prajakshetram.in, PRGI NO. TGTEL/26/A2094